స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమీక్ష

సంపుటి : 79 సంచిక 36 5-9-2008 శుక్రవారం 16 పేజీలు వెల : రూ. 5/-

స్కైల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రమేష్‌నాయుడు వారి వీధి, నెల్లూరు - 524003.

- కేవలం ఒకే ఒక్క రోజులో ఫ్రీ డిజైనింగ్
- ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
- ఒక్కరోజులో Teeth Whitening
- ఒక్కరోజులో పళ్ళ సెట్టు అమర్చుట

Ph : 0861 : 2330949, 2344693, 9246434447



a ★★★ hotel with 5 star comforts

D.R. UTTHAMA ★★★ HOTEL

Winner of Excellence Award 2004, 2005 & 2006

Nellore - 524 003. Ph: 0861 - 2317777

పొత్తులు లేకుంటే తుస్... నాకొదిలేయ్... చూసుకొంటా...

డిఎస్ భయం వైఎస్ అభయం

రేపటి ఎన్నికలలో తమతో కల్సి పోటీ చేయడానికి ఏ పార్టీ ముందుకు



రాకపోవడం పట్ల పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ చాలా ఆందోళన చెందు తున్నాడు. గత ఎన్నికలలో బిజెపి, టిడిపి మినహా తతిమా రాజకీయ పక్షాలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయి. సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయి. తెలుగుదేశం పార్టీని తుడిచి పెట్టి, తిరుగులేని బలంతో అధికారంలోకి రావడానికి ఆ పొత్తులు బాగా ఉపకరించాయి. కానీ రేపటి ఎన్నికలలో ఏ ఒక్క పార్టీ కూడా కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధం కావడం లేదు. ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత లేదని ముఖ్యమంత్రి ఎంత బల్లగుద్ది వాదిస్తున్నా, ఒంటరి పోరాటం వల్ల ఎంతో కొంత నష్టం తప్పదన్న భావన చాలా మంది కాంగ్రెస్‌వాదులలో వుంది. చిరంజీవి ప్రజారాజ్యం పుణ్యాన రేపటి ఎన్నికలలో దాదాపుగా అన్ని నియోజకవర్గాలలో ముక్కోణపు పోటీ అనివార్యం. దానివల్ల గెలుపు ఓటముల మధ్య

తనను చూసి తాను చేసిన మంచి పనులు చూసి జనం ఓట్లు వేస్తారన్నది వైఎస్ ధీమా.

వ్యత్యాసం కనీస స్థాయిలో వుండబోతుంది. రెండు మూడు వేల తేడాతో గెలుపు ఓటములు నిర్ణయమయ్యే నియోజక వర్గాలు సగం పైనే వుంటాయి. ఈ పరిస్థితులలో ఎవరి సహాయం లేకుండా ఒంటరిగా పోటీ చేయడం ప్రమాదకరం అన్నది డిఎస్ భావన.

గత నెలలో ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ విషయమే సోనియాగాంధీకి కూడా చెప్పి వచ్చాడాయన. వీరప్ప మొయిలీ వంటి పెద్దలకూ విన్నవించాడు. అయితే ముఖ్యమంత్రి మాత్రం ఈ భయాన్ని తేలికగా కొట్టి పారేస్తున్నాడు. ఎన్నికలలో గెలుపు సంగతి నాకు వదిలెయ్యండి, నేను చూసుకొంటానంటున్నారాయన. డిఎస్‌కే కాదు, సోనియా గాంధీకి కూడా ఆ మాటే చెప్పాడు. తనను చూసి, తాను చేసిన మంచి పనులు చూసి జనం ఓట్లు వేస్తారన్నది ఆయన ధీమా.

గెలుపు అవకాశాలు అంత ప్రబలంగా వుంటే, ఏ ఒక్క పార్టీ కూడా



మనతో కల్సి పోటీ చేయడానికి ఎం

కొరవ 14వ పేజీలో

ఇందిర

మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల

PH: 0861 - 2330007

డా. కొండా వివేకానందరెడ్డి M.D.S.
రూట్‌కెనాల్ స్పెషలిస్ట్



డా. కొండా లక్ష్మిప్రియరెడ్డి
కాస్మొటిక్ స్పెషలిస్ట్



సండేమార్కెట్ దగ్గర, సుబ్రహ్మణ్యస్వామి గుడివీధి, పొగతోట, నెల్లూరు.

గొప్ప ప్రారంభం

11-9-2008. Time : 10-53a.m to 10-58a.m.

Sri Anam Ramanarayana Reddy Garu
Minister for Information,
Films and Cinematography.
(Super Speciality wing Inaugaration)

Sri Anam Vivekananda Reddy Garu
M.L.A. Nellore.
(Hospital Inaugaration)

Sri Adala Prabhakar Reddy Garu
M.L.A. Sarvepalli.
(Doctor Chamber I Inaugaration)

Sri Poondla Venku Reddy Garu
(Doctor Chamber II Inaugaration)





Best Wishes From

- గండవరపు ప్రవీణ్‌కుమార్ రెడ్డి - శిల్పా
- గండవరపు శ్రీనివాసులు రెడ్డి - విద్యావతి
- మాచినేని వెంకటకృష్ణా రెడ్డి - విజయ
- గండవరపు సుబ్బారామి రెడ్డి - శ్రీలక్ష్మి
- గండవరపు ప్రవీణ్‌కుమార్ రెడ్డి

70 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు మునిసిపల్ విశేషాలు

రోడ్ల టెండర్లు రు.8600లకు వచ్చిన లోయస్టు టెండరులో 100కి ఐదు వంతున మాత్రమే తగ్గించి ఆదం ఖాస్ అనునతను పెట్టెను. ఇంత తక్కువ మొత్తం తగ్గించి చూచి పెట్టడం కౌన్సిల్ వారికి అనుమానం తట్టింది.

కాంట్రాక్టుదార్లంతా ఏదో కుట్ర చేశారని టెండర్లు రెండోసారి పిలవమన్నారు. ఈసారి ఆదంఖాన్‌నే 110కి 40 1/2 తగ్గించి పెట్టాడు. మునిసిపాలిటీ కంటే కాంట్రాక్టరులు ఏవిధంగా దుమ్ము కొట్టాలనుకున్నారో చూశారా?

9-9-1938

పేజీలు: 12 వెల: అర్ధణా

మతాల వారీగా జనాభా

ఇండియాలో మతాలవారీజనాభా – హిందువులు 68.2 శాతం; సిక్కులు 1.2; జైనులు 0.36; బౌద్ధులు 3.6; పార్సీలు 0.03; మహమ్మదీయులు 22.16; క్రైస్తవులు 1.8; అనిమిస్టులు 2.4.

లంచం గాదు

కలువాయి కరణం లంచం తీసుకొన్నాడని డిస్మిస్ జేశాడు డిప్టి కలెక్టరు దొరవారు. కరణం జిల్లా కలెక్టరు వద్ద అప్పీలు జేశాడు. హీరింగు 8వ తేదీ జరిగింది. కరణం పక్షాన మద్రాసు బి.సోమయ్య పంతులు వాదించారు. హీరింగు విని కరణం తీసుకొన్న రుసుములు లంచం క్రిందకు రాదని కలెక్టరు వారు అభిప్రాయపడి డిస్‌మిసల్ ఆర్డరు రద్దుజేశాడు.

నెల్లూరులో ధాన్యపు రేట్లు

మొలగొలుకులు	
పాతవి 98 శేర్లు బస్తా	6-14-0
కొత్తవి 98 శేర్లు.బస్తా	5-2-0
మొలగొలుకులు	
బియ్యం 105 శేర్లుబస్తా	15-0-0

ఎరువుల మోసం

రాష్ట్రంలో ఎరువుల కొరత రైతాంగాన్ని తీవ్రంగా కలచి వేస్తున్నది. బాధ పెడుతున్నది. ఎరువులు లేనిదే పైరు సాగు పీలు కాదు. ఎప్పుడు దొరికితే అప్పుడు వేయడానికి వీలయ్యేవి కావని. అదునులో వాడితేనే ఉపయోగం. ఒక వారం ఆలస్యమైనా పంటకు నష్టం తప్పదు. ఆ తర్వాత వేసినా పైరుకు ఉపయోగం వుండదు. కానీ అదును మించి పోతున్నా ఎరువులు దొరకడం లేదు. అంగళ్లలో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. మార్కెఫెడ్ వంటి ప్రభుత్వ సంస్థలు కూడా చేతులెత్తేస్తున్నాయి. వ్యాపారులు రైతుల జీవితాలతో ఆటలాడుతున్నారు. కంటి నీటి తుడుపుగా ఒక్కొక్క వూరికి ఒకటి రెండు లారీల ఎరువులు మాత్రమే తెప్పిస్తున్నారు. వాటి కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. వచ్చే సరకు తక్కువ; ఎదురు చూసే రైతుల సంఖ్య ఎక్కువ. దానితో రైతులు లారీల మీదకు ఎగబడి వలసి వస్తున్నది. ఎవరు ముందు మిగిలితే వారికి మాత్రమే ఒకటి రెండు బస్తాలు అనే పరిస్థితి తలెత్తడంతో, రైతులు తమలో తాము తన్నుకోవాల్సిన దుర్గతి ఏర్పడుతున్నది. వెనుకబడిన వారికి ఒట్టి చేతులు మిగులుతున్నాయి. గంటల తరబడి ఎండలో నిలబడి, నిలబడి విసిగిపోయిన రైతులు ఆ దుకాణాల మీద దాడికి దిగుతున్నారు. నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, ఆందోళనలు జరుపుతున్నారు. పోలీసు లాఠీల దెబ్బలు తింటున్నారు. కేసులు ఎదుర్కొంటున్నారు. జైళ్లకు వెళ్తున్నారు. కొందరు దురదృష్టవంతులు ప్రాణాలు కూడా వదులుతున్నారు. రైతు క్షేమం కోసం పని చేసే ప్రభుత్వ పాలనలో ఈ దుస్థితి విచారకరమైనది.

దీనికి కారణం ఏమిటి? మన దేశంలో ఎరువుల వుత్పత్తి చాలినంత లేదు. దిగుమతులు ద్వారా మాత్రమే అవసరాలు తీరుస్తూ వచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎంత మాత్రం కొరతలేదు. ధరలు మాత్రం పెరిగాయి. ఎక్కువ ధరకు కొని తక్కువ ధరలకు సరఫరా చేస్తున్నామని చెప్తున్నది కేంద్ర ప్రభుత్వం. ఇందుకోసం ఏటా లక్ష కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తున్నామని గొప్పగా చెప్పుకొంటున్నారు. అందులో ఎంత నిజం వుందో రైతులకు తెలియదు. స్వదేశంలో ఎరువులు తయారు చేసే ఫర్టిలైజర్ కంపెనీలు ఈ సబ్సిడీలలో అధిక భాగాన్ని వినియోగించుకొంటున్నాయి. నేరుగా రైతులకు సబ్సిడీలు ఇవ్వడం లేదు. ఎరువుల ఉత్పత్తి ఖర్చు ఎంతో, అమ్మే ధరకు, దానికి వ్యత్యాసం ఎంతో, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ఎంతో వాటిని ఇచ్చే వారికి, తీసుకునే వారికి తప్ప, వాడుకొనే రైతులకు తెలియదు. లక్ష కోట్ల సబ్సిడీ ఇస్తున్నపుడు కొరత అనేది ఎట్లా ఏర్పడుతుంది? కేంద్ర ప్రభుత్వం చెప్పడం, ఎంత మాత్రం కొరత లేదని. నిన్న మొన్నటి వరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి కూడా ఆ మాటే గట్టిగా చెప్పారు. ఎరువులు దాచిన్నప్పున్నాయని, ప్రతిపక్షాలు కావాలని రైతులను రెచ్చగొట్టి ఆందోళనలకు ఉసి గొల్పుతున్నాయని విమర్శించారు. కానీ రోజు రోజుకు ఎరువుల కొరత విశ్వరూపం ధరిస్తున్నదే తప్ప ఉపశమించడం లేదు. పరిస్థితి చెయ్యి దాటిపోయిందని, రైతులలో ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం పెరుగుతున్నదని గ్రహించిన తర్వాత మంత్రులు మాట మార్చారు. ఎరువులైతే వున్నాయి కానీ, వాటిని రాష్ట్రానికి తెప్పించడానికి రైలు పెట్టెలు దొరకడం లేదని కుంటి సాకులు చెప్పున్నారు.

ఎరువుల నిల్వకు నిర్దిష్టమైన నియమాలున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఏ ఏ జిల్లాలకు ఎంతెంత నిల్వ కావాలో వ్యవసాయ శాఖ వద్ద లెక్కలున్నాయి. వాటి ప్రకారం, సీజన్‌కు ముందుగానే ఎరువులు తెప్పించి, నిల్వచేసి, సకాలంలో సరఫరా చేయడం ఆనవాయితీ. కానీ వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీలు, రాజకీయవాదులు, వ్యాపారులు ఒక్కో కూటమిగా ఏర్పడి, ఎరువులను అక్రమంగా అధిక ధరలకు అమ్ముకోవడం కోసమే ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అవినీతిపరుల పాలిట స్వర్గధామం అన్న సంగతి తెల్సిందే. ప్రజలను, ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి ఎక్కడ వీలైతే అక్కడ తమ చేతి వాటం ప్రదర్శించడం అధికారులు, కాంగ్రెస్‌వాదులకు అలవాటై పోయింది. వారికి అన్ని విధాల అండగా నిలవడం ముఖ్యమంత్రికి కూడా ఆనవాయితీగా మారింది. ఆ అవినీతి కక్కుర్తి ఎరువులు, విత్తనాల సరఫరాకు కూడా విస్తరించడం వల్లనే ఈ దారుణ పరిస్థితి అన్నది కాదనలేని సత్యం. బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకొని అధిక లాభాలు గడించడానికి వ్యాపారులు చేస్తున్న ప్రయత్నాలకు ప్రభుత్వం మద్దతు ఉండడం వల్లనే రైతాంగం ఇన్ని ఇక్కట్లకు లోనౌతున్నది. ప్రభుత్వ నేతలు ఎన్ని మాయ మాటలు చెప్పినా అసలు నిజం ఇది మాత్రమే. రైతుల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వం రైతులను ఇట్లా ఏడ్పించడం ఎంత మాత్రం న్యాయం కాదు. మాటలలో ప్రేమ కురిపించి, చేతలలో రైతుల జేబులు కత్తిరించడం దుర్మార్గం. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కళ్లు తెరిచి, వెంటనే పరిస్థితి చక్కదిద్దడం అవసరం. మరొకవారం పది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో వ్యవసాయం అధోగతి పాలౌతుంది. రైతు బ్రతుకులు నాశనమౌతాయి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

తిరుమల ఆనంద నిలయం

పెద్ద దేవాలయాలను చూచినప్పుడల్లా మనకు బ్రహ్మానందంగా వుంటుంది. అంత గొప్ప దేవాలయాలను గోపురాలను ఈకాలంలో ఎవరు కట్టగలరని మనం యోచిస్తూ వుంటాం. దిదంబరంలో నటరాజస్వాముల వారు ఆనంద తాండవమాడు తిరుకు బంగారు పూతను చూచునప్పుడు, మనం ఆనంద సాగరంలో మునిగిపోయి "ఇది ఈ యుగంలో సాధ్యమయ్యే కార్యం కాదు" అని అనుకుంటాం. ఎప్పుడో మన పూర్వ రాజులు సాధించి ఆశ్చర్యం కల్గించిన కార్యాలను ఇప్పుడు కూడా మన ప్రజా

5-9-1958

పేజీలు: 12 వెల: 0-3-0

నీకం సాధించగలరని నిరూపించులాగున, తిరుపతి వెంకటేశ్వరస్వామి వేంచేసియుండు ఆలయ విమానము "ఆనంద నిలయము"ను మరలా కొత్తగా బంగారు తోచేసి, గత నెల 27వ తేదీన కుంభా భిషేకం జరిపించారు.

నెల్లూరు ముచ్చట్లు
రామరెడ్డి తీర్థయాత్ర

తిక్కవరపు రామరెడ్డి గారు ఒక నెలరోజులపాటు తీర్థయాత్రకు ఈ రోజు(5వ తేదీ) బయలుదేరి పోయారు. వారు పుణ్యక్షేత్రాలను గాకుండా, చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన నగరాలను దర్శించనుండడం విశేషం.

కలెక్టరు చురుకుదనం

క్రొత్త కలెక్టర్‌గారు చాలా కరుకుగా వున్నారు. క్రింది వుద్యోగులలో భయము, అసంతృప్తి రెండు వ్యాపించినవి. తన క్రింది గజిటెడ్ వుద్యోగులలో గూడా వీరు సంచలనం కలిగించారు. అవినీతి గాని – అక్రమం గాని వీరి దృష్టికి వస్తే మాత్రం కఠినంగా క్షణాల మీద చర్య బుచ్చుకుంటున్నట్లున్నది. కలెక్టర్‌గారు ఈవిధంగా అవినీతి ప్రక్షాళనకు పూనుకోవడం అభినందించదగిన విషయం.

ఇంటర్‌నెట్ జ్ఞానసముపార్జనకే!

మానవ మనుగడకు సాంకేతిక పరిజ్ఞానం ఒక వరం. ఇంటర్‌నెట్‌ను ఉపయోగించే వారిలో 80 శాతం మంది అశ్లీలాన్ని వీక్షించడం బాధాకరం. దీని వల్ల దేశ సంస్కృతి, సాంప్రదాయాలు మంట గలసిపోతున్నాయి. దేశంలోని యువత తమ గురుతర బాధ్యతలను గుర్తించి ఇంటర్‌నెట్‌ను కేవలం జ్ఞాన సముపార్జనకే వాడమని విజ్ఞప్తి.

రాషిద్ అహ్మద్ నెల్లూరు

వక్ఫ్ స్థలాలను ముస్లింలకు ఇవ్వాలి!

జిల్లాలో నాలుగు వేల ఎకరాల వక్ఫ్ ఆస్తుల్లో 90 శాతం అన్యాక్రాంతమైనాయి. నెల్లూరు నగరంలోని జుమ్మా మసీదుకు సంబంధించిన సర్వే నెంబర్లు 117, 118, 119, 120లలో 13.33 ఎకరాలు కొందరు స్వార్థపరులు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు నగరంలో లక్షమందికి పైగా ముస్లింలున్నారు. వీరిలో 75 శాతం మందికి ఇళ్లస్థలాలు లేవు. కూలీ, నాలీ చేసుకొని జీవించేవారే ఎక్కువ. నగరంలోని వక్ఫ్‌బోర్డు స్థలాలను ప్రభుత్వం కొనుగోలు చేసి పేద ముస్లింలకు ఇంటి స్థలాలివ్వమని అభ్యర్థన.

షేక్.షుకూర్ నెల్లూరు

సోషలిస్టు ఆర్థిక విధానమే బెస్ట్!

పెట్టుబడిదారీ సమాజంలో ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, పౌరరక్షణ వ్యవస్థలు సమాజంలో సంపన్నవర్గానికి అనుకూలంగా వుంటాయి. పెట్టుబడిదారి ఆర్థిక విధాన ఫలితంగా సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతాయి. నైతిక విలువలు క్షీణిస్తాయి. స్వార్థం, లంచగొండితనం, నిరుద్యోగం, నేరాలు, దోపిడీతత్వం పెరుగుతుంది. అదే సోషలిస్టు వ్యవస్థలో అయితే మానవతా విలువలు గల వర్గరహిత సమాజం వుద్భవిస్తుంది. సోషలిస్టు ఆర్థిక విధాన ఫలితంగా పేదరికం, నేరాలు, ఘోరాలు లేని సమసమాజ నిర్మాణం జరుగుతుంది. దేశాభివృద్ధికి కావలసిన ఆర్థిక వనరులంతా ప్రభుత్వపరం అవుతాయి. వ్యక్తిగత అవసరాలు తీరుతాయి. ఈ సమాజ నిర్మాణానికి కమ్యూనిస్టు పార్టీలు ఒక్కతాటిపైనడుం బిగించాలి.

ఎ.శ్రీరాములు నెల్లూరు

ఐరన్‌ఓర్ ఎగుమతిని ఆపండి

కృష్ణపట్నం ఓడరేవులో ఒక బెర్తు కూడా సిద్ధం కాకమునుపు నుంచే ఇనుప ఖనిజం ఎగుమతి మొదలయ్యింది. బుచ్చి – ముంబాయి రోడ్డులో ప్రభుత్వ లెక్కల ప్రకారం రోజుకు 11 వందల లారీలు ఓబులాపురం గనుల నుంచి ఇనుప ఖనిజాన్ని తెస్తూ వందల మంది ప్రాణాలు తీస్తున్నాయి. ఇంకొంత మందిని వికలాంగులను చేశాయి. ఇళ్లలోకి దూరి భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. ఇనుప ఖనిజం లారీలు నడిచే దారివెంట వున్న లక్షలాది మంది ప్రజల ఆరోగ్యం ఇనుప ధూళితో దెబ్బతింటుంది. కృష్ణపట్నం పరిసర ప్రాంతాల్లో ఈమధ్య ఎందరో రోగగ్రస్తులయ్యారు. ఇనుప ఖనిజం గని యజమానులు టన్నుకు 27 రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకన్నా దీని వెనుకనున్న వ్యక్తుల ఖజానాలు నిండుతున్నాయి. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కృష్ణపట్నం ఓడరేవు నుంచి జరుగుతున్న ఇనుప ఖనిజం ఎగుమతి తక్షణం నిలపాలని విజ్ఞప్తి.

బి.కిషోర్‌బాబు నెల్లూరు

మేనేజ్‌మెంట్ కోటా రద్దు చేయాలి!

వృత్తి విద్యా కోర్సులను బోధించే ప్రయివేటు కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలి. ఈ కోటా క్రింద కొన్ని కాలేజీలు ఎంబిబిఎస్ సీటుకు 45లక్షలు, ఇంజనీరింగ్ సీటుకు పది లక్షలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా ఎంసిఏ లాంటి కోర్సులలో బి క్యాటగిరీకి అరవై వేలు వసూలు చేస్తున్నారు. ఈ విషయాలన్నింటిపై శాసనమండలిలో విస్తృత చర్చ జరిగింది. మేనేజ్‌మెంట్ కోటాతోపాటు ఈ కాలేజీల్లో బిల్డింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేయడం, ప్రభుత్వం చోద్యం చూడడం బాధాకరం.

లక్ష్మీరమణ కావలి

నెల్లూరు ముచ్చట్లు

మద్రాస్ బస్టాండ్‌వద్ద నెహ్రూ కాంస్య విగ్రహం

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద నున్న నెహ్రూ విగ్రహం స్థానే కొత్త కాంస్య విగ్రహాన్ని ఈవారంలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం తయారీకి అయిన ఖర్చు నాలుగు లక్షల రూపాయలను మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం ఎమ్పీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి భరించారు. పాత విగ్రహాన్ని వాకాడు వద్ద కొత్తగా కట్టిన స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేస్తారు.

వినాయక పూజలకు రాని నాయకులు

నెల్లూరులోని వివిధ సెంటర్లలో ఏర్పాటుచేసే వినాయక విగ్రహాల ప్రతిష్టాపన పూజల్లో రాజకీయ నాయకులు ప్రతి ఏడాది పాల్గొనేవారు. కానీ ఎందువల్లో ఈసారి పాల్గొనలేదు. ట్రంకు రోడ్డులోని సీమా సెంటర్‌లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహ పూజకు బిజెపి అగ్రనేత వెంకయ్యనాయుడు తరలి వచ్చేవారు. ఈ ఏడాది ఇక్కడ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగకపోవడంతో వెంకయ్యనాయుడు హైదరాబాద్‌లో జరిగిన వినాయక విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు. ఆనం సోదరులు కావేటిపాలెంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేవారు. వారూ ఈసారి వినాయక పూజకు రాలేదు.



స్టోన్‌హౌస్‌పేటలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ కిన్నెరప్రసాద్ ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వై.టి.నాయుడు, శ్రీధర్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు. జడ్పీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహానికి జడ్పీచైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డితోపాటు, ఎస్పీ మల్లారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

రవిచంద్ర బాధ్యతలు స్వీకరణ!

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షునిగా బీద రవిచంద్ర 1వ తేదీ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నుంచి వేలాదిగా తరలివెళ్లిన అభిమాన జనసందోహం మధ్య పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఈ బాధ్యత స్వీకరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. దీనికి ముందు రవిచంద్ర, పార్టీ సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైటినాయుడులతో కలసి ఎన్టీఆర్ ఘాట్‌ను సందర్శించి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకు నివాళులర్పించారు.

పెద్దాసుపత్రిలో కుళ్లుతున్న శవాలు

నెల్లూరు పెద్దాసుపత్రిలోని మార్చురీలో గతవారం రోజుల నుంచి మూడు అనాధ శవాలు కుళ్లి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు. మామూలుగా అనాధ శవాలను తీసుకెళ్లి ఖననం చేయాల్సిన బాధ్యత కార్పొరేషన్‌ది. ఈ మధ్య వీరు శవాలను తీసుకెళ్లి మెడికల్ కాలేజీలకు అమ్మేస్తున్నారన్న విషయమై దుమారం రేగుతుంది. దీన్ని సాకుగా తీసుకొని శవాల తరలింపు పట్ల కార్పొరేషన్ సిబ్బంది సాచివేత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది.

కుళ్లిన శవాల మధ్య కొత్త శవాలకు పరీక్షలు చేయడం డాక్టర్లకు ఇబ్బందిగా పరిణమించింది. రాత్రివేళల్లో శవాల భాసన ఆసుపత్రి వరిసిరాలతో పాటు ప్రక్కనే వున్న సుజాతమ్మ కాలనీ, జడ్పీకాలనీ, పొదలకూరురోడ్డు ప్రాంతాలకు వస్తుంది. ఉన్నతాధికారులు శ్రద్ధ చేసుకొని మానవతా దృక్పథంతోనైనా ఈ అనాధ శవాల ఖననం చేయాల్సి వుంది.

నెల్లూరులో సెకండ్ సమ్మర్!

ఆగస్టు మొదటి వారంలో నాలుగు చినుకుల రాలి నెల్లూరు కాస్త చల్ల బడ్డట్టు కనిపించినా ఆ సంతోషం రెండు వారాలపాటు కూడా నిలువ లేదు. గత పది రోజులుగా నెల్లూరులో ఎండలు మండిపోతున్నాయి. మళ్లీ ఎండాకాలం వచ్చిందా అన్నట్లు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ అదరగొట్టేస్తుంది. దీని దెబ్బకు జనం అల్లాడిపోతున్నారు. ఈ అకాల ఎండలకు వాతావరణంలో వచ్చిన మార్పులకు పిల్లలు జ్వరాలతో బాధపడుతుంటే పెద్దలు జలుబు, దగ్గులతో ఇబ్బంది పడుతున్నారు. సెప్టెంబరు నెలలో జిల్లాలో విస్తారంగా వర్షాలు పడకపోయినా ఎండలు మాత్రం తగ్గుముఖం పట్టాలి. కానీ ఈ ఏడాది అది జరగలేదు.

పొగతోట కొళాయిల్లో ఎర్రనీళ్లు

నెల్లూరు నడిబొడ్డులోని పొగతోటలో గత రెండు మాసాలుగా కొళాయిల్లో మంచినీళ్లు రాకుండా ఎర్రనీళ్లు వస్తున్నాయి. అవి భరించలేనంత దుర్వాసనతో వుంటున్నాయి. ఈ ప్రాంతంలో హాస్పిటళ్లు జాస్తి. ఇక్కడ వైద్యం పొందను వచ్చిన జనం వీటిని తాగి కొత్త రోగాలు కొని తెచ్చుకొంటున్నారు. ఈ ప్రాంతీయులు ఈ విషయమై కార్పొరేషన్‌కు ఫిర్యాదు చేశారు. కానీ గత 55 రోజులుగా ఘనత వహించిన మన కార్పొరేషన్ ఇంజనీర్లు టీకీటిని గుర్తించ లేకపోయారు. కార్పొరేషన్ సిబ్బంది ఎంత పుదాసీనవైఖరితో విధులు నిర్వహిస్తున్నారన్న దానికి ఇంతకన్నా ఉదాహరణగా మరొకటి చెప్పనక్కరలేదనుకొంటాం.

అనంతరామయ్యకు సన్మానం

నెల్లూరులో సీనియర్ న్యాయవాది, మేధావి వేములపాటి అనంతరామయ్య సన్మానసభ 7వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు టౌన్‌హాలులో జరుగుతుంది. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం నేతృత్వంలో జరిగే ఈ సభకు డాక్టర్ పి.మధుసూధనశాస్త్రి అధ్యక్షత వహిస్తారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లభోసన్‌గుప్తా ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. అనంతరామయ్య సన్మానసభకు ఆయన అభిమానులను తరలిరమ్మంటున్నాడు కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఎం.సుధాకర్.

ఆర్టీసి వివరణ

గతవారం 'జమీన్‌రైతు'లో ఆ ఫోనుతో... చిరంజీవి సభకు బస్సులు ఆగాయి శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆర్టీసి రీజనల్ మేనేజర్ పి.శేషగిరిరావు వివరణ పంపారు. చిరంజీవి బహిరంగ సభకు తనను ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి బస్సులు అడగలేదని, ప్రత్యేక బస్సులు కేటాయించాలనే విషయమై సంస్థ మేనేజింగ్ డైరక్టర్ అనుమతి తీసుకోనసరం లేదన్నారు.

వైసి రంగారెడ్డి మరణం

మాజీ శాసన మండలి సభ్యులు యర్రంరెడ్డి వెంకురంగారెడ్డి (వైసి.రంగారెడ్డి) 27తేది నెల్లూరులో మరణించారు. వైసి.రంగారెడ్డి చిన్నప్పటి నుంది ఆర్ఎస్ఎస్‌లో పని చేశారు. 1963లో జనసంఘ్ తరపున తొలిసారిగా శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. 1976 - 1982 మధ్య కాలం మినహా యింది మండలి రద్దయ్యేవరకు పెద్దల సభలో సభ్యుడాయన. ఈయన మాజీ కాధినేత రామోజీరావుపై ప్రివిలేజ్ మోషన్ పెట్టి ఆయన అరెస్ట్ వరకు పోరాడిన వ్యక్తి వైసి.రంగారెడ్డి. ఈ క్రమంలో ఈనాడు మార్గాంతరం లేక అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శాసనమండలిని రద్దు చేశారు. వింజమూరు వైఆర్.జూనియర్ కాలేజి, నెల్లూరు జిమిత్‌ఆర్ కాలేజి కరస్పాండెంట్‌గా వైసి పనిచేశారు. ఎస్వీయూనివర్సిటీ సెనెట్ మెంబర్‌గా కొన్నాళ్లున్నారు. ఆయనకు భార్యా ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

***

నెల్లూరు రూరల్ మండలం ధనలక్ష్మి పురంలో అందరికి అమ్మడు పెరు మారెడ్డి భోగేంద్రరెడ్డి సతీమణి పద్మావతమ్మ (74), 26తేది మరణించారు.

ఆత్మీయులను కోల్పోయిన పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి.

బంగారం స్పెషల్ ఆఫర్

BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై సవరకు రూ.400/- తగ్గింపు. గ్రాముకు రూ.50/- తగ్గింపు. డైమండ్స్‌పై 10% తగ్గింపు.

గోల్డ్ ప్యాలస్
హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్, ఆచారివీధి, నెల్లూరు. ఫోన్: 2331133, 2327611

ఇది నగ్న సత్యం

పారిశ్రామికంగా పరుగులు తీస్తున్న నెల్లూరు జిల్లా రాబోవు అతి కొద్దికాలంలో ప్రపంచ పటంలో ఓ ప్రత్యేక స్థానాన్ని పదిలపరుచుకోబోతున్నది.

అడగనిదే అమ్మైనా పెట్టదంటారు. అడక్కుండానే అన్నివసతులిస్తాడు..



సత్యంజీ
కస్టమర్లు ఆశ్చర్యపోయేంతగా....

నెల్లూరు జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగానికి సరికొత్త నిర్వచనం చెప్పిన 'సత్యం గ్రూప్' ఖాతాదారుల నమ్మకమే పెట్టుబడిగా పదికి పైగా ప్రత్యేకమైన వెంచర్లను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఖాతాదారుల సేవలకై గత సంవత్సరం సెప్టెంబర్ 5న కార్పొరేట్ ఆఫీస్ ప్రారంభించి

ప్రథమ వార్షికోత్సవ వేడుకకు

రెట్టింపు ఉత్సాహాన్ని పొందిన తమ కస్టమర్లను, మార్కెటింగ్ మెంబర్స్‌ను

హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తుంది.

24 నెలలకే 3 రెట్లు పొందిన మా వెంచర్లు

సత్యంజీ నగర్ వావిలేటిపాడు
సత్యంజీ గార్డెన్స్ చింతారెడ్డిపాళెం
సత్యంజీ నగర్A1 వావిలేటిపాడు


సత్యంజీ నగర్ ఎక్సటెన్షన్‌లో బుకింగ్స్ స్టార్ట్ అయినవి. డూప్లెక్స్ + నాన్‌డూప్లెక్స్ హౌస్‌లు అమ్మకమునకు రెడీగా ఉన్నవి.

e-mail ; satyamg_nlr@yahoo.co.in, www.satyamglanddevelopers.com

సత్యంజీ ల్యాండ్ డెవలపర్స్ & బిల్డర్స్

ముత్తుకూరురోడ్డు, ఆంధ్రాబ్యాంకు దగ్గర, హరనాథపురం, నెల్లూరు - 3.
99494 12959, 0861 - 2306686, 3295633, 99088 22077

7వ వర్ధంతి



మంచి మనస్సుతో
అందరి ఆదరాభిమానాలు
పొందిన ఆదర్శమూర్తి, మా ఇంటి దైవం
శ్రీ కేతిరెడ్డి పిచ్చిరెడ్డి గారి
7వ వర్ధంతి (11-09-2008)
సందర్భంగా వారిని స్మరించుకొంటూ...

భార్య
కేతిరెడ్డి ఆదిశేషమ్మ

కీ॥శే॥ కేతిరెడ్డి పిచ్చిరెడ్డి గారు

కుమారుడు : కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి
కుమార్తె - అల్లుడు : శైలజ - సిద్ధారెడ్డి సుధాకర్‌రెడ్డి
మనుమలు - మనుమరాండ్రు

నలుగురు ఎమ్మెల్యేలకు నిలువు నామం!

ప్రజాభిమానం కల్గిన వారికే మళ్లీ టిక్కెట్లని నియమం పెడుతున్నాడు ముఖ్యమంత్రి. స్వంత తమ్ముడైనా, ఎంత సన్నిహితుడైనా రూలు... రూలే అని నొక్కి వక్కాణిస్తున్నాడు. సోనియాగాంధీకి కూడా చెప్పి ఒప్పించానని నమ్మిస్తున్నాడు. వర్గాలు, ముఠాలు, వాటికి కూటాలు జాంతానై అని తేల్చి చెప్తున్నాడు. అయితే ప్రజాభిమానానికి కొలమానం ఏమిటి, ఎవరు నిర్ణయిస్తారన్నది మాత్రం చెప్పడం లేదు. ఆయన నచ్చిన వారికి ప్రజాభిమానం వున్నట్లు, నచ్చనివారు ప్రజా తిరస్కారానికి గురైనట్లు లెక్క అవుతుందేమో తెలియదు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ రాజకీయం నడుస్తున్న తీరు చూస్తే, ఆయన మాట చెల్లకుండా పోయే పరిస్థితి లేదు. నందిని పంది, పందిని నంది చేసి అయినా సరే మళ్లీ అధికారంలోకి రావాలన్నది వైఎస్ అభిమతం. మరొకసారి ముఖ్యమంత్రి అయి తీరాలని మనసా వాచా కర్మణా కోరుకొంటున్నారాయన. అందుకోసం ఏమి చేయడానికైనా సిద్ధపడుతున్నాడు. వాటిలో భాగమే సిట్టింగ్ ఎమ్మెల్యేల కొంపకు నిప్పు. గుజరాత్ ఎన్నికలలో నరేంద్ర మోడి ఇదే ఫార్ములా అనుసరించి విజయం సాధించడం ఆయనకు మరింత బలాన్ని ఇస్తున్నది.

ఈ ఫార్ములా ప్రకారం నెల్లూరు జిల్లాలో టిక్కెట్లు కోల్పోయే దురదృష్టవంతులైన ఎమ్మెల్యేలు ఎవరు? ముఖ్యమంత్రి నోటి నుంచి ఇప్పట్లో ఆ మాట బయటకు పొక్కే అవకాశం లేదు. ఇంత ముందుగా టిక్కెట్లు రాని వారి పేర్లు చెప్పి లేనిపోని తలనొప్పులు తెచ్చుకొనేంత అమాయకుడేమీ కాదాయన.

పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మొన్న 2తేది నెల్లూరు జిల్లా కాంగ్రెస్ వాదులతో సమీక్షా సమావేశం నిర్వహించాడు. అందులో ఈ టిక్కెట్ల నిలువు నామం విషయం పరోక్షంగా ప్రస్తావించాడు. మీలో ఎవరికీ టిక్కెట్ గ్యారంటీ లేదని తేల్చి చెప్పాడాయన. గత ఎన్నికలలో రెండు రిజర్వుడ్ సీట్లు మినహాయించి, తతిమా తొమ్మిది స్థానాలలో రెడ్లను నిలబెట్టారు. ఈసారి అది కుదరదు. కనీసం రెండు చోట్ల బీసిలకు అవకాశం ఇచ్చి తీరాలి. ఆ స్థానాలు ఏవి అన్నది మేము నిర్ణయిస్తాము. నియోజకవర్గాల పునర్విభజన వల్ల కొత్తగా వచ్చి కలిసిన మండలాలలో పాత ఎమ్మెల్యేలెవరూ వేలు పెట్టకూడదు. ఎవరెవరి పాత నియోజకవర్గాలకు వారు పరిమితం కావాలి. కాంగ్రెస్ సభ్యత్వాలు కూడా పాత

కెవిపి సలహాపై కలెక్టర్ రామ్‌గోపాల్ పొదుపులక్ష్మి, డ్వాక్రా మహిళలతో రహస్యంగా ఓ సర్వే చేయిస్తున్నారు.

ప్రాంతాలలోనే చేర్పించాలి. ఈ నియమం తప్పితే నేను ఒప్పుకోను అని నిక్కచ్చిగా కుండబ్రద్దలు కొట్టాడు డి.శ్రీనివాస్. ఆయన ఆదేశం వెనుక వున్న ఆంతర్యం, పాత ఎమ్మెల్యేలకు సీట్లు దక్కవన్నదే. ఈ సమావేశం తర్వాత నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలందరిలో గుబులు మళ్లింది. తమకు టిక్కెట్లు వస్తాయో రావో అన్న దిగులు కల్గింది.

ప్రజాభిమానానికి ముఖ్యమంత్రి వైఎస్ చాలా కొలమానాలే పెట్టుకొంటున్నట్లు వినికిడి. ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చే నివేదికలు ఒక మార్గం. పార్టీ పరిశీలకులను రహస్యంగా పంపి నియోజకవర్గాల వారీగా సమాచారం తెలుసుకోవడం మరొక మార్గం. ప్రొఫెషనల్ సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయం సేకరించడం మూడవ మార్గం. పీటస్నిటీస్ బేరీజు వేసుకొని, ఒక నిర్ణయానికి రావాలన్నది ఆయన అభిమతం. ప్రొఫెషనల్ సంస్థల ద్వారా ఒపీనియన్ పోల్ నిర్వహించే బాధ్యత తను ఇప్పటికే ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వీకరించారు. సాక్షి కార్యాలయంలో ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. నీల్‌సన్, ఓఆర్‌జి, మార్గ్ వంటి సంస్థలతో చర్చలు సంప్రదింపులు నడుస్తున్నాయి.

నెల్లూరు జిల్లాకు సంబంధించి, మన కలెక్టర్ రామ్‌గోపాల్ ఒక సర్వే నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి అంతరంగిక సలహాదారు కెవిపి రామచంద్రరావుకు నమ్మకస్థుడు మన కలెక్టర్. కెవిపి టెలిఫోన్ సందేశం ఆయనకు శివాజ్ఞతో సమానం. జిల్లాలో ఎవరెవరి పరిస్థితి ఏమిటి అని కెవిపి అడిగే ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానాలు ఇవ్వడానికి తానుగా ఒక సర్వే జరిపిస్తున్నాడు కలెక్టర్. సోషియో ఎకనామిక్ సర్వే పేరిట జిల్లాలోని రెండు లక్షల పొదుపులక్ష్మి డ్వాక్రా మహిళా సంఘాల నుంచి అభిప్రాయసేకరణ జరుపుతున్నారు. ప్రజలు ఏ పార్టీ పట్ల మొగ్గ చూపుతున్నారు, ఏ ఏ అంశాలు చర్చలో వున్నాయి, ఏ అభివృద్ధి పథకాల ఫలితం, ప్రభావం ఎంత వరకు అన్న విష

తొరవ 14వ పేజీలో



జనంలో తీవ్ర వ్యతిరేకత.



విష్ణుకు కష్టాలు మొదలు.



ఆరోగ్యం సరిలేకపోవడం సమస్య



మేకపాటిని కాదనగలరా?

మేయర్ కేసు మళ్లీ వాయిదా!

నెల్లూరు మేయర్ శ్రీమతి పులిమి శైలజను పదవి నుంచి తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసును సవాలు చేస్తూ హైకోర్టులో దాఖలైన కేసు మళ్లీ వాయిదా పడింది. 4తేది ఉదయం ఈ కేసులో మేయర్ పక్షంగా సీనియర్ న్యాయవాది ఎస్.రామచంద్రరావు తన వాదన విన్పించాడు. సుదీర్ఘంగా నడిచింది ఆయన వాదన. ప్రభుత్వ పక్షాన అడ్వకేట్ జనరల్ సి.వి.మోహన్‌రెడ్డి కూడా తన వాదన విన్పించాడు. అప్పటికే భోజన విరామ సమయం దగ్గర పడడంతో, తదుపరి వాదనలు 8తేదికి వాయిదా వేశారు న్యాయమూర్తులు. ఈ కేసులో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, మునిసిపల్ కార్పొరేటర్ల పక్షంగా వాదనలు విన్పించవల్సి వుంది. సోమవారానికి అవి పూర్తి అవుతాయో, మరి కొన్ని వాయిదాల అవసరం పడుతుందో తెలియదు. మొత్తం మీద ఈ కేసు సంచలనమయ్యింది.



వేణుగోపాలస్వామి

భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి

నెల్లూరు మూలపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ భూముల కేసులో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. ఆదిత్యనగర్ ప్రాంతంలో 50కోట్లకు పైగా విలువ చేసే దేముడి భూముల విషయంలో గోల్మాల్ జరిగిందని తెలుగుదేశం నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెల్సిందే. ఈ అమ్మకాలకు సంబంధించిన రికార్డులు సమర్పించమని నెలరోజుల క్రితం దేవస్థానం ధర్మకర్తలను ఆదేశించింది హైకోర్టు. అయితే అటు ధర్మకర్తలు, ఇటు దేవాదాయ శాఖ అధికారులు రికార్డులు ఇవ్వడానికి సంకోచిస్తున్నారు. ఈ దేవాలయానికి పేరుకు ధర్మకర్తల మండలి ఒకటి వున్నా, పెత్తనం మొత్తం నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డే. ఆయన అధికారానికి జడిసి, దేవాదాయ అధికారులు ఈ కేసు విషయంలో ముందుకు కదలడానికి సంకోచిస్తున్నారు. కావల్సినంత వ్యవధి ఇచ్చినా రికార్డులు ఇవ్వక పోవడంతో, కేసు పరిష్కారం అయ్యేవరకు ఆ భూములకు సంబంధించి ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు జరపకూడదని ఆదేశించారు న్యాయమూర్తి. అంటే కొత్తగా అమ్మకాలు, కొనుగోళ్లు జరపకూడదన్న మాట. దేవస్థానం ధర్మకర్తలు రికార్డులు సమర్పించి, వాటిపై విచారణ జరిగి, తీర్పు వెలువడే వరకు ఈ నిషేధం అమలులో వుంటుంది.



నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానం.





నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరారెడ్డి.

ఇండియన్ పోలీస్ మెడల్స్‌తో పెరిగిన నెల్లూరు పోలీసుల ప్రతిష్ట!

పోలీసులన్నా, పోలీసు శాఖన్నా ఇటీవల జనాల్లో విలువ కొంత పలుచబడిన మాట అందరికీ తెలిసిందే. ఖాకీ యూనిఫాం ధరించి లంచగొండులై, అక్రమార్జనే ధ్యేయంగా పోలీసుశాఖ పరువుతీస్తున్న వారి గురించి వింటూవుంటాం. అదే శాఖలో నిబద్ధత, విధి నిర్వహణలో ఖచ్చితంగా వుంటూ ప్రజలతో మమేకమై వారికి న్యాయం జరిగేలా తనవంతు కృషి చేస్తూ అందరి మన్ననలు అందుకొంటున్న పోలీసు అధికారి నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరారెడ్డి. పోలీస్ డిపార్టుమెంటులో చేరిన నాటి నుంచి ఎన్నో అవార్డులు, రివార్డులు ఆయన సొంతమయ్యాయి. ఎస్ఐగా, సిఐగా, డిఎస్పీగా నెల్లూరులో సుదీర్ఘ కాలం పనిచేసిన అధికారి వీరారెడ్డికి భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే ఇండియన్ పోలీస్ మెడల్‌ను ప్రకటించింది. వచ్చే ఏడాది ఈ అవార్డును ఆయన అందుకోవాల్సి వుంటుంది. ఇప్పటికే వీరారెడ్డికి మహోన్నత సేవా పతకంతో పాటు పలు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ వీరారెడ్డి తన కుటుంబం, విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను వివరించారు.

మ్యాథ్స్ లెక్చరర్ కావాల్సింది!

ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండలం వంకాయలపాడు మా స్వగ్రామం. రాఘవమ్మ - వెంకట సుబ్బారెడ్డి మా తల్లిదండ్రులు. నలుగురు అక్కలు. నాన్న స్కూలు టీచరు కావడంతో క్రమశిక్షణ చిన్ననాటి నుంచే అలవడింది. ప్రాథమిక విద్య వంకాయలపాడు, ఎస్ఎస్ఎల్సీ పూసపాడు హైస్కూల్‌లోనూ, పియుసి, బిఎస్సీ మ్యాథ్స్ చీరాలలో చదివి, ఎంఎస్సీ మ్యాథ్స్‌ను మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని యూనివర్శిటీలో అభ్యసించాను. పిజి పూర్తయిన తర్వాత వ్యవసాయం చేస్తూ వుండగానే విజయలక్ష్మితో వివాహమైంది. మ్యాథ్స్ లెక్చరర్ కావాలని ఉద్యోగ ప్రయత్నంలో వుండగా బంధువులు, స్నేహితుల ప్రోద్బలంతో ఎస్ఐ ఉద్యోగానికి దరఖాస్తు చేయడం, సెలక్ట్ కావడం జరిగింది. శిక్షణానంతరం 1977లో నెల్లూరు జిల్లా కావలిలో ట్రైనింగ్ ఎస్ఐగా, అనంతరం కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతల స్వీకరించాను. నెల్లూరు త్రీటౌన్, గూడూరు టౌన్, నెల్లూరు టూటౌన్, రూరల్ ఎస్ఐగా చాలాకాలంపాటు పనిచేశాను. యూనిఫాం డ్యూటీ నుంచి విజిలెన్సు, సివిల్ సప్లయిస్‌లో పని చేస్తుండగానే సిఐగా పదోన్నతి లభించింది. ఇంటెలిజెన్స్‌లో చేసిన తర్వాత తిరిగి నెల్లూరు ట్రాఫిక్ సిఐగా పోస్టింగ్, అనంతరం టౌన్ సిఐగా, గూడూరు సిఐగా, స్పెషల్ బ్రాంచ్ సిఐగా వుండగా డిఎస్పీగా పదోన్నతి. 2006 మే నుంచి రూరల్ డిఎస్పీగా కొనసాగుతున్నాను.

1985లో మొదటిసారిగా ఉత్తమ సేవాపతకం అందుకొన్నాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు 140 రివార్డులు, పలు ప్రశంసాపత్రాలు, అవార్డులు వచ్చాయి.

> జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎస్‌బి, సిఐగా సంచలన కేసులు శోధించి ప్రస్తుతం నెల్లూరు రూరల్ డిఎస్పీగా పని చేస్తున్న వీరారెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించారు.

ప్రజల ప్రాణాలు కాపాడానన్న తృప్తి వుంది!

గూడూరులో పనిచేసేటప్పుడు చెరువు తెగి వరద వచ్చినప్పుడు తోటి సిబ్బందితో కలసి ప్రజలను కాపాడిన క్షణాలు జీవితంలో మరచిపోలేనివి. సంతృప్తినిచ్చిన సంఘటన. సిపిఎం నాయకుడు మాలకొండారెడ్డి, అల్లూరు ఆదినారాయణరెడ్డిని చంపినప్పుడు, కాంట్రాక్టర్ సుబ్రహ్మణ్యం రాయుడును నక్సలైట్లు మర్డర్ చేసినప్పుడు గంటల వ్యవధిలో నిందితులను పట్టుకొన్న తీరు అధికారుల నుంచి ప్రశంసలు అందుకోనేలా చేసింది.

పికెట్స్‌లో పనిచేసేటప్పుడు ప్రాణాలకు తెగించి సాహసోపేత కర్తవ్యాలను నిర్వర్తించాల్సి వచ్చింది. ఆ సమయంలో భగవంతుని ఆశీస్సులతో ప్రతికి బయట పడ్డాం. ఆ రోజు నుంచి దేవుడిపై భక్తి పెరిగింది.

ప్రజలను గౌరవిస్తే పోలీసులను గౌరవిస్తారు!

పోలీస్ అంటే ప్రజలతో మమేకమై బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూసేందుకు నావంతు కృషి చేశా. అన్నివర్గాల వారి నుంచి నాకు తగిన సహకారం లభించింది. మ్యాథ్స్‌లో ఎంఎస్సీ చేయడంతో పిల్లలకు గణితం చెప్పుకొనే అవకాశం లభించింది. వార్తా పత్రికల పఠనంతో నా దినచర్య ప్రారంభమవుతుంది. నాగేశ్వరరావు, సావిత్రి నా అభిమాన నటీనటులు. అంకిత భావంతో పని చేస్తూ ప్రజలకు తగిన న్యాయం చేయాలన్నదే నా ధ్యేయం. ఆకయమంటున్న వీరారెడ్డి కోరిక తీరాలని మనసారా కోరుకుందాం.

మహోన్నత వ్యక్తిత్వం, దీక్షా దక్షత గల వ్యక్తులు ఎక్కడున్నారో గ్రహించడం కష్టమని ఓ చరిత్రకారుడు చెప్పిన మాటలు నెల్లూరు టూ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసే షేక్.షరీఫ్‌కు అచ్చుగుద్దినట్లు సరిపోతాయి. నేటి సమాజంలో పోలీసులంటే చిన్న చూపు. వీరి వ్యవహారసరళికి జనం దడుచుకొంటున్నారు. అటువంటిది పోలీస్‌శాఖలో 30 ఏళ్లక్రితం కానిస్టేబుల్‌గా చేరిన షరీఫ్ ప్రజల మన్ననలు పొందేలా డ్యూటీ చేయడంతో పాటు, వున్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ దొంగతనానికి గురైన రెండు కోట్ల రూపాయల విలువైన నగలు, నగదు, వస్తువులు రికవరీ చేసిన కానిస్టేబుల్‌గా రికార్డు సృష్టించాడు. తన సర్వీసులో చిన్న రిమార్కు కూడా లేని షరీఫ్ విధి నిర్వహణకు 146 నగదు రివార్డులు, 9 ప్రశంసాపత్రాలు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ సేవా పతకం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ సేవాపతకం తోపాటు ఈ యేడాది పోలీస్ శాఖలోనే అత్యున్నతమైన ఇండియన్ పోలీస్ మెడల్‌ను రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్, షరీఫ్‌కు ప్రకటించారు. ఈ పతకాన్ని షరీఫ్ ఆగస్టు 15వ తేదీ సికింద్రాబాద్ పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకొన్నాడు. వీటన్నింటికి తోడు షరీఫ్ మంచి ప్రజాసంబంధాలు నెరిపే కానిస్టేబుల్‌గా చెప్పుకోవచ్చు.

30ఏళ్ల తర్వాత మళ్లీ ఇండియన్ పోలీస్‌మెడల్!

ఇండియన్ పోలీస్ మెడల్ గత 30ఏళ్ల నుంచి నెల్లూరు పోలీసులకు రాలేదంటే మన పోలీసులు ఎంత బాగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. 30 ఏళ్ల క్రితం ఇండియన్ పోలీస్ మెడల్‌ను కానిస్టేబుళ్లు సూరిబాబు, కోడి రామ్మూర్తి తెచ్చుకొన్న ఘనత వుంది. ఇప్పటివరకు జిల్లాలో పనిచేసిన ఎస్ఐలు, సిఐలకు ఈ మెడల్ రాలేదు.

ఎసిబి డిఎస్పీగా జిల్లాలో పనిచేస్తున్న చౌదరి మాత్రం గతంలో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకొన్నారు. ప్రస్తుతం నెల్లూరు రూరల్ డిఎస్పీగా పనిచేస్తున్న వీరారెడ్డికి వచ్చే ఏడాది ఈ మెడల్ బహూకరిస్తారు.

కుటుంబీకులంతా పోలీసులే!

కావలి కచ్చేరిమిట్టలో పుట్టి పెరిగిన షరీఫ్ కుటుంబీకులంతా పోలీసులే. షరీఫ్ తాత, తండ్రి పోలీసు శాఖలో హెడ్‌కానిస్టేబుళ్లుగా పనిచేశారు. వీరి స్ఫూర్తితోనే తాను పదవ తరగతి పాస్ కాగానే కానిస్టేబుల్ సెలక్షన్స్‌కు వెళ్లినట్లు షరీఫ్ చెప్పారు. షరీఫ్ సోదరుడు కూడా గూడూరులో ప్రస్తుతం హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. అయితే షరీఫ్ పిల్లలెవరూ పోలీసులయ్యే అవకాశం లేదు. ఆయన కుమారుడు అన్సారి బిటెక్ చదువుతుండగా, పెద్ద కుమార్తె ఆసిఫా ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎంఎస్సీ, మరో కుమార్తె ఆరిఫా బిఎస్సీలో కంప్యూటర్ కోర్సు చదువుతుంది.

శోధించిన కేసులు లెక్కలేనన్ని...

1978 మార్చిలో కానిస్టేబుల్‌గా గూడూరు వన్‌టౌన్‌లో చేరిన షరీఫ్, డిసిపల్లె, కావలి వన్‌టౌన్, వరికుంటపాడు, నెల్లూరు బాలాజీనగర్, సైదాపురం, నెల్లూరు సెంట్రల్ క్రైమ్‌స్టేషన్లలో ఇప్పటివరకు పనిచేశారు. 1986లో కావలిలో కానిస్టేబుల్‌గా పనిచేసే సమయంలో నక్సలైటు అల్లం రాధయ్య అనుచరులు వాసిలి నరసింహులు, గయాజ్ తురిమెర్లలో బస్సు దగ్ధం చేసి పారిపోయారు. వీరిని పట్టుకొనేందుకు శ్రమపడినందుకు గాను తొలిసారిగా పోలీసు అధికారులు షరీఫ్‌కు రివార్డు నిచ్చారు. ఈ రివార్డు షరీఫ్‌లో పరిశోధన తృష్ణను పెంచింది. అక్కడ నుంచి వెనుకకు తిరిగి చూసుకొనే అవకాశమే షరీఫ్‌కు రాలేదు. 1994 నెల్లూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నప్పుడు అంతర్రాష్ట్రముఠా కాటంరెడ్డి హేమసుందర్ రెడ్డి బృందాన్ని పట్టుకొని వారు దొంగిలించిన 25లక్షల విలువగల మోటారు వాహనాలు స్వాధీనం చేసుకోవడంలో షరీఫ్ ప్రతిభ ప్రశంసనీయం.

> నెల్లూరు టూ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న షరీఫ్ 30ఏళ్ల తర్వాత మళ్లీ ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన కానిస్టేబుల్‌గా రికార్డు సృష్టించాడు.

పెద్దింటి గొల్లల పని పట్టాడు!

కేరళ, కర్నాటకలలో రాష్ట్రంలోనూ హడలెత్తించిన దొంగల ముఠా పెద్దింటి గొల్లలను గుంటూరు రేంజ్ ఐడి పార్టీ ఎస్ఐ ఆర్.నాగేశ్వరరావు నేతృత్వంలో పట్టుకొన్న పరిశోధక బృందంలో షరీఫ్ సభ్యుడు. ఈ ముఠా వద్ద ఆరు లక్షల రూపాయల విలువైన సొత్తు స్వాధీనం చేసుకొన్నారు. నేటికీ ఈ గ్యాంగులో పలువురు జైళ్లలోనే వున్నారు. వీరు జైళ్లలో వుండడం వల్ల జనం హాయిగా వున్నారనవచ్చు. పరమ గలీజు దొంగల ముఠా పెద్దింటి గొల్లలు.

క్యాథలిక్ సిరియన్‌బ్యాంకు దొంగను పట్టాడు

2002లో నెల్లూరు నగరంలోని క్యాథలిక్ సిరియన్ బ్యాంక్‌లో జరిగిన కోటి రూపాయల దొంగతనం సంచలనం సృష్టించింది. ఈ కేసులోనూ బ్యాంక్ క్యాషియర్ టి.వి.వర్గీస్‌ను కేరళకు వెళ్లి అరెస్ట్‌చేసి తీసుకొచ్చిన పోలీస్ బృందంలో షరీఫ్ వున్నాడు.

చైన్ల దొంగ సూరిబాబు షరీఫ్ చేతికే చిక్కాడు

2004లో నగరంలో ఆడవాళ్ల మెడల్లో బంగారు నరుడ్లు, విద్యార్థినుల చైన్లు కత్తిరించుకొని వెళ్తుండే ఇండ్ల సూరిబాబు అనే దొంగ సృష్టించిన అలజడి అంతా ఇంతా కాదు. ఇతడ్ని అరెస్ట్ చేసి ఐదు లక్షల రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంలో షరీఫ్ చూపిన కృషి ప్రశంసనీయం. ఈవిధంగా చెప్పుకొంటూపోతే లెక్కలేనన్ని మిస్టరీ చోరీ కేసుల దర్యాప్తులో షరీఫ్ పడ్డ కష్టానికి గుర్తింపే ఇండి

తొలవ 14వ పేజీలో



నెల్లూరు టూ టౌన్ హెడ్‌కానిస్టేబుల్ షేక్ షరీఫ్.

నిరుపయోగంగా షాపింగ్ కాంప్లెక్స్

వెంకటగిరి పట్టణం పురపాలక హోదాను సంతరించుకొని పాలక వర్గం ఏర్పాటైనా వున్న వనరులను సద్వినియోగం చేసుకొని ఆదాయం పెంచుకొనే విషయంలో మాత్రం పాలకవర్గం చతికిలపడింది. దీనికి

వెంకటగిరి పురపాలకులకు పట్టదా?

నిదర్శనం పట్టణంలో వుండే మున్సిపల్ దుకాణాల సముదాయం నిరుపయోగంగా వుండడమే. వెంకటగిరి పంచాయతీగా వున్నప్పుడు కాశీపేట సెంటర్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. మున్సిపాలిటీ అయిన తర్వాత ఈ కాంప్లెక్స్‌ను అద్దెకిచ్చి ఆదాయం పెంచుకోవాల్సిన పాలకులు ఆ దిశగా దృష్టి సారించకలేక పోయారు. దీంతో ప్రస్తుతం ఈ కాంప్లెక్స్‌లో మునిసిపాలిటీకి సంబంధించిన వీధి లైట్లు ఇతరత్రా వస్తు సామగ్రిని వేసివున్నారు. అలాగే మండల కార్యాలయం వద్ద ఎస్‌సి కార్పొ

తొరవ 14వ పేజీలో



తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించే ముందు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పిస్తున్న బీద రవిచంద్ర. ప్రక్కన ఆ పార్టీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నైటి.నాయుడు తదితరులు.

గురుకులంలో సమస్యల తిష్ట!

విద్యార్థులకు మిగతా పాఠశాలల కంటే భిన్నంగా చక్కని విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు సమస్యల నిలయాలుగా మారి వున్నాయి. సంగం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. 600లకు పైగా విద్యార్థులున్న ఈ గురుకులంలో కనీస వసతి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చదువుకొనేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక చెట్ల క్రింద చదువుకోవాల్సి వస్తుంది. భోజనం చేసేందుకు, నిద్రించేందుకు సైతం సరైన సౌకర్యాలు లేక ప్రతి రోజు విద్యార్థులు తిప్పలు పడాల్సి వస్తుంది. తమ పిల్లల దయనీయ పరిస్థితి చూసిన

అవస్థలు పీడుతున్న విద్యార్థులు

తల్లిదండ్రులు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను కోరుతున్నా పట్టించుకొన్న వారు లేరు. చివరకు తమ తమ గ్రామాలకు వెళ్లే బస్సుల కోసం వేచి వుండేందుకు బస్ షెల్టర్ కూడా లేక గురుకుల పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల నడుమ చదువు సాగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సి వుంది.

ఘనంగా వెంకయ్యస్వామి ఆరాధన

గొలగమూడిలోని శ్రీవెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. 24వ తేది జరిగిన ఆరాధనోత్సవానికి సర్వేపల్లి ఎమ్మెల్యే


తొరవ 14వ పేజీలో

పీఆర్‌ఓలపై సవతి తల్లి ప్రేమ


గ్రామ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించే గ్రామ రెవిన్యూ అధికారులు (వీఆర్‌ఓ) అవార్డులకు, ప్రశంసా పత్రాలు అందుకొనేందుకు పనికిరారా అని వీఆర్‌ఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.పెంచలరెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్వాతంత్రదినోత్సవం, గణతంత్రదినోత్సవాల సందర్భంగా పరిపాలనను సక్రమంగా చేసిన ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించడం సాధారణంగా జరిగే విషయం. అయితే ఈ ఎంపికల్లో వీఆర్‌ఓలను పరిశీలనలోకి తీసుకోకపోవడం వల్ల పలువురు వీఆర్‌ఓలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వీఆర్‌ఓల సంఘం నాయకులు మాట్లాడుతూ తహశీల్దార్లకు అవార్డులిచ్చి తమ పట్ల మాత్రం వివక్ష

సంఘం నేతల ఆవేదన

తొరవ 14వ పేజీలో



నెల్లూరు సాహిత్య సదస్సు నేతృత్వంలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ అన్నదానం చిదంబరశాస్త్రి. ప్రక్కన దుగ్గిశెట్టి వెంటరమణయ్య, దుర్గా రాజ్యలక్ష్మి వున్నారు.



నెల్లూరులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పినాకిని కవిత్వ కరదీపికను ఆవిష్కరిస్తున్న డాక్టర్ జయప్రద. ప్రక్కన వంజువాక సతీష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్ వున్నారు.

బ్యాంకులకు నామంపెట్టిన అప్రైజర్!

వివిధ అవసరాల నిమిత్తం పలువురు తమ వద్ద వుండే బంగారు నగలను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు పొందుతుంటారు. ఈ నగలను పరీక్షించి వాటి విలువ లెక్కకట్టడంతో పాటు అవి నిజమైన నగలా, గిల్టు నగలా అని చెప్పేవాళ్లు గోల్డ్ అప్రైజర్లు. వీళ్లు అన్ని బ్యాంకుల్లో వుండి నగల విలువ లెక్కకడుతుంటారు. గిల్టు నగలు పెట్టి బ్యాంకులను మోసం చేసిన ఓ అప్రైజర్ మోసం ఆలస్యంగా బట్టబయలైంది. ఇందుకూరుపేటకు చెందిన గణేష్‌కుమార్ కొత్తూరు, నెల్లూరు ఆంధ్రా బ్యాంకుల్లో, ఈదూరులోని పినాకిని గ్రామీణబ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్‌గా పని చేసేవాడు. ఎంతో నమ్మకంగా వుంటూ బ్యాంకు అధికారుల నమ్మకాన్ని చూరగొ

ఎంత మొత్తమనేది లెక్కగట్టాల్సిందే!

న్నాడు. ఒక్కసారిగా లక్షలాదిరూపాయలను సంపాదించాలన్న దుర్బుద్ధితో గిల్టు నగలను తాకట్టు పెట్టి బ్యాంకును మోసగించిన ఫైనం చర్చనీయాంశమైంది. నగలను తాకట్టు పెట్టడం కోసం బ్యాంకుకు వచ్చే వారితో పరిచయం పెంచుకొన్న గణేష్ తన వద్ద వుండే గిల్టు నగలను బయట వ్యక్తుల

తొరవ 14వ పేజీలో

కావలి ఎమ్పీడిఓ అవినీతి భాగోతం

కావలి ఎంపిడిఓ కనకదుర్గాభవాని వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపిపి, ఎంపిటీసిలకు తెలియకుండా ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు డ్రా చేయడంపై గగ్గోలు రేగింది. మండల సర్వసభ సమావేశంలో దీనిపై మండల ఉపాధ్యక్షుడు కృష్ణ మాలకొండయ్య ఎంపిడిఓ పై విరుచక పడ్డారు. రుద్రకోటలో 445 గృహాలను రెండవ విడత ఇందిరమ్మ పథకం క్రింద నిర్మిస్తున్నారు. అయితే ఎంపిడిఓ కనకదుర్గా భవాని జాబితాలో లేని 80 ఇళ్లకు బిల్లులు వేసి డ్రా చేయడాన్ని పలువురు సభ్యులు ప్రశ్నించారు. చెన్నాయపాళెంలో కట్టే ఇళ్లలోనూ అవకతవకలు జరిగాయని, పెన్షన్లు చెల్లింపులోనూ

ఇందిరమ్మ పథకంలో ఇష్టమొచ్చినట్లు స్వాహా!

భారీస్థాయిలో అవినీతి చోటు చేసుకొంటున్నదని పలు ఆరోపణలు ఎమ్పీడిఓపై వినవస్తున్నాయి.

ఛత్తీస్‌ఘడ్ ట్రైనీ కలెక్టర్ల బృందం

జిల్లాలో అమలవుతున్న ప్రాథ

తొరవ 14వ పేజీలో



నెల్లూరు తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రం పాలకవర్గం నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పేదలకు దోమతెరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ వున్నారు.

చవితి చందాలు బాగానే దండారు!

మూడు కోట్లు పనూలు చేసిన ఉత్సవ నిర్వాహకులు

ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకోవాల్సిన వినాయక చవితి పండుగ పోకిరీల బలవంతపు చందాల వసూళ్ల వల్ల ఆనందాన్ని దూరం చేస్తుంది. నెల్లూరు నగరంలో ఈ యేడు అన్ని ప్రాంతాల్లోని వినాయకచవితి ఉత్సవాల నిర్వాహకులు మూడుకోట్ల రూపాయల మేర చందాల వసూళ్లకు పాల్పడ్డారు. నెల్లూరు ట్రంకురోడ్డు, చిన్నబజారు, పెద్దబజారు, కావువీధి, స్టోన్‌హౌస్‌పేట, బాలాజీనగర్ ప్రాంతాల్లో అంగడికి వెయ్యి రూపాయలు చొప్పున చందాలు దండారు. ప్రత్యేక పూజలు, అలంకారాలు, ప్రసాదాలు, ఊరేగింపుల తాలూకు ఖర్చులకు కొందరు ఔత్సాహిక నేతలు, డాక్టర్లు, వ్యాపారస్తుల జేబులకు చిల్లులు పెట్టారు. కావువీధి, ట్రంకురోడ్డు, మండపాలవీధి, పొగతోట, బాలాజీనగర్, స్టోన్‌హౌస్‌పేట, సంతపేట, జడ్పీఆఫీసు ప్రాంతాల్లో పెద్ద పెద్ద వినాయక విగ్రహాల ఏర్పాట్లకు అన్ని హంగులు పూర్తయ్యాయి. చందాలివ్వకుంటే అంతు చూస్తామని పోకిరీలు బెదిరిస్తుండడంతో గృహస్తులు సైతం వీటిని ఇవ్వక తప్పలేదు. చందాలు అడిగిన వారి అంతుచూస్తామని చెప్పిన పోలీసులు ఎటువెళ్లారో తెలియనేలేదు. మొత్తం మీద వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకొని చందా వసూళ్లు చేసే వారితో బ్రాందీషాపులు, బార్లు గత వారం రోజులుగా కిటకిట లాడుతున్నాయి. భక్తి శ్రద్ధలతో జరుపుకోవాల్సిన పండుగలు బ్రాందీ, విస్కీ తాగే పోకిరీలతో కలసి ప్రజలు జరుపుకోవాల్సి రావడమే బాధాకరం.

దబ్బులిస్తే జైలులో రాజభోగం!

నెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ప్రసాద్‌రావుపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జైలులోనే ఓ నలుగురు ఖైదీలను ఏజెంట్లుగా నియమించుకొని రకరకాల వసూళ్లకు పాల్పడుతున్నట్లు గగ్గోలుగా వుంది. ఈ మధ్య సూపరింటెండెంట్‌కు తగినంత మొత్తం చెల్లించిన ఓ జీవిత ఖైదీ ఆరోగ్యం బాగోలేదన్న సాకుతో హైదరాబాద్ వెళ్లి నాలుగు రోజులపాటు జల్సా చేసి వచ్చినట్లు తెలిసింది. నెల్లూరు అనిత హాల్ సందులో గతంలో జరిగిన బషీర్ హత్య సంచలనం సృష్టించింది. ఈ కేసులో వరప్రసాద్‌కు జీవితఖైదు పడింది. వరప్రసాద్ డబ్బున్న వ్యక్తి కావడం వల్ల జైలు సూపరింటెండెంట్ సహా సిబ్బందిని తన కనుసన్నలలో వుంచుకొంటున్నాడట. ఈ మధ్య నెలకొకసారి ఆరోగ్యం బాగోలేదంటూ హైదరాబాద్ వెళ్లి జల్సా చేసి వస్తున్నాడాయన.

తొరవ 14వ పేజీలో



ఎంప్లాయిమెంట్ ఆఫీసు ఎవరికోసం?

విద్యావంతులకు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ నియామకం ప్రతిపాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంటు కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. వివిధ ప్రభుత్వ శాఖలకు ఉద్యోగులు అవసరమని ప్రభుత్వం భావిస్తే అందుకు కావలసిన అభ్యర్థులను ఎంప్లాయ్‌మెంటు కార్యాలయం ద్వారా పిలిపించి ఎంపిక చేసుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. తొలుత ఒకటి, అర ఉద్యోగావకాశాల కోసం ఈ కార్యాలయం నుంచి కాల్ లెటర్లు అందినా గత పది సంవత్సరాల నుంచి కనీసం వంద మందికి కూడా కాల్ లెటర్లు పంపిన దాఖలాలు లేవు. దీంతో ఎంప్లాయ్‌మెంటు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకొన్న అభ్యర్థులు తిరిగి రెన్యువల్ చేయడం మానుకొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాజీవ్ ఉద్యోగశ్రీ పేరుతో ఉద్యోగావకాశాలు కల్పించాలని భావించడంతో నిరుద్యోగులకు మరింత ఇబ్బందులు తలెత్తాయి. కేవలం కార్పొరేట్ సంస్థలకు కావాల్సిన ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేసేందుకు పరిమితమై పోయింది ఎంప్లాయ్‌మెంటు కార్యాలయం. కార్పొరేట్ సంస్థలు కంప్యూటర్స్, ఇంజనీరింగ్, కమ్యూనికేషన్స్, ఎంసీఏ, ఎంబీఏ చేసిన వారిని ఎంపిక చేసుకొంటుంది. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర అసంతృప్తితో పుండడంతో పాటు ప్రభుత్వ వైఖరిని కూడా తప్పు పడుతున్నారు.

గడచిన పదేళ్లలో ఎంత మందికి వుద్యోగాలు ఇప్పించారు?

ఎంప్లాయ్‌మెంటు కార్యాలయ సిబ్బందికి ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు వేతనం కింద చెల్లిస్తున్నా ప్రభుత్వ సంకల్పం మాత్రం నెరవేరకుండా పోతుంది. ఈ కార్యాలయ

తొరవ 14వ పేజీలో

హార్దిక అభినందనలు



శ్రీ కె. వీరారెడ్డి MSc.,
నెల్లూరు రూరల్ డిఎస్పీ

నీతి, నిజాయితీ, ప్రతిభాసంపత్తులుంటే
శ్రమ వాటికి మెరుగులు దిద్దుతుంది...
ఏదో ఒక రోజు నిఖార్సైన అధికారి
ప్రతిభాపాటవాలు సూర్య కిరణాలవలె ప్రకాశించక మానవు.
దేశంలోనే అత్యుత్తమమైన
ఇండియన్ పోలీస్ మెడల్‌ను
శ్రీ కె.వీరారెడ్డి MSc.,
నెల్లూరు రూరల్ డిఎస్పీ
సాధించి జిల్లాపోలీసుల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపచేసిన
శుభసందర్భంలో శుభాభినందనలతో...

M.A. శ్రీనివాస
నెల్లూరు







జైన్‌గోల్డ్‌లో ఏడు వారాల నగలు

ప్రాచీన కాలం నుంచి నగలను ధరించడం అలవాటుగా సాంప్రదాయంగా వుంది. రాజుల కాలంలోనూ బంగారు ఆభరణాల వినియోగం ఎక్కువగా వుందని చరిత్ర చెబుతోంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు రోజు రోజుకు నగల పట్ల మోజు పెరుగుతున్నదే తప్ప తరగడం లేదు. దీనిని దృష్టిలో వుంచుకొని నెల్లూరు ఆచారివీధిలోగల జైన్‌గోల్డ్ షోరూం నిర్వాహకులు ఎప్పటికప్పుడు వినూత్న బంగారు వజ్రాభరణాలను తయారు చేసి అందిస్తున్నారు. విభిన్న సంస్కృతి సాంప్రదాయలను ప్రతిబింబించే బంగారు నగలు ఇక్కడ దొరుకుతున్నాయి. వీటిలో చెప్పుకోవలసింది ఏడు వారాల నగల గురించి. ఏడు వారాల నగలంటే తెలియని వారంటూ వుండరు. వెనుకటి రోజుల్లో ధనవంతులు వీటిని ఎక్కువగా వినియోగించేవారు. ఉన్నత కుటుంబాలకు చెందిన స్త్రీలు మాత్రమే ఏడువారాల నగలను ధరించేవారన్నది అందరికి తెలిసిన సంగతే. ఆదివారం నుంచి శనివారం వరకు రోజుకొక మోడల్‌తో వీటిని ధరిస్తారు. కెంపు, ముత్యం, పగడం, పచ్చ, పుష్యరాగం, రవ్వలు, ఇంద్రనీలాలతో పొదిగిన ఏడురకాల బంగారు ఆభరణాల సెట్లనే ఏడు వారాల నగలు అని అంటుంటారు. కమ్మల మొదలు లాకెట్, పాపటిబిళ్ల, హారం, వడ్డాణం నుంచి గాజుల వరకు ఒకే రకమైన వాటిని పొదిగి రూపొందించడం వీటి ప్రత్యేకత. రాచరిక వ్యవస్థలో వీటిని ధరించడం గౌరవసూచకంగా, హుందాతనానికి ప్రతీకగా భావించడం వల్ల రాణులు వారంలో ఒక్కోరోజు ఒక్కో రకం జాతిరాళ్లతో రూపొందించిన నగలను ధరించి తమ ఇష్టదైవానికి పూజలు జరిపే వారు. సత్యభామ ఈ విధం గానే ఏడు వారాల నగలను ధరించి శ్రీకృష్ణునితో పాటు పలువురు దేవుళ్ల అనుగ్రహం పొందినట్లు పురాణ కథనం ప్రచారంలో వుంది. నైపుణ్యంగల పని వాళ్లతో వీటిని తయారుచేసి అందిస్తుంటారు. దర్పం ప్రదర్శించేందుకు, తమ మోజు తీర్చుకోవడమే కాక ఏడు వారాల నగలను ధరించడం వల్ల దేవతల అనుగ్రహం కల్గుతుందనేది పలువురి విశ్వాసం. సూర్యునికి ఇష్టమైన రంగు ఎరుపు. ఈ రంగు గల కెంపులను ఉపయోగించి చేసిన నగలను ధరించి ఆదివారం నాడు సూర్యభగవానుని పూజించినట్లయితే సూర్యనారాయణుని అనుగ్రహం కల్గుతుందని, చంద్రునికి ప్రీతికరమైనది తెలుపు. ఈ రంగు గల ముత్యాలను పొదిగిన నగలను వేసుకొని పూజించడం వల్ల చంద్రుని అనుగ్రహం కల్గుతుందని నమ్మకం. అంగారకునికి ఇష్టమైన పగడాలు పొదిగిన ఆభరణాలను ధరించి పూజ చేసినట్లయితే అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రాప్తిస్తాయని నమ్మకం. బుధవారం నాడు బుధునికి ఇష్టమైన ఆకు పచ్చరాళ్లతో తయారు చేసిన నగలను వేసుకొని పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు కల్గుతాయని, బృహస్పతికి ప్రీతికరమైన పుష్యరాగంతో తయారైన నగలను పెట్టుకొని గురువారం పూజలు చేసినట్లయితే సకల సంపదలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయని విశ్వాసం. శుక్రవారం నాడు శుక్రునికి ఇష్టమైన వజ్రాలను పొదిగిన నగ లను ధరించి పూజించినట్లయితే భోగభాగ్యాలు సమకూరుతాయని, శనేశ్వరునికి ప్రియమైన ఇంద్రనీలాలతో తయారు చేసిన ఆభరణాలను ధరించి శనివారం పూజలు చేసినట్లయితే శని కల్లకుండా వుంటాయని పండితుల అభిప్రాయం. ఎప్పటికి తరగని క్రేజ్ ఏడు వారాల నగలకు వుండటంతో నెల్లూరీయులకు, ముఖ్యంగా మహిళలకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్‌ను పరిచయం చేసే జైన్ గోల్డ్ షోరూం నిర్వాహకులు వీటిని అందుబాటులో వుంచారు.

నెల్లూరు మార్కెట్‌లో స్టన్నర్ బైక్!



వాహనాల వినియోగంలో ద్విచక్ర వాహనాలదే మొదటి స్థానమని చెప్పవచ్చు. ఎక్కడికైనా సులభంగా ప్రయాణించే అవకాశం ద్విచక్రవాహనాలకు వుంది. దేశంలో పలు కంపెనీలు కొనుగోలుదారుల అభిరుచి, సౌకర్యాలను దృష్టిలో వుంచుకొని ఎప్పటికప్పుడు క్రొత్తరకం వాహనాలను తయారుచేసి అందిస్తూనే వున్నాయి. హోండా కంపెనీ తయారు చేసే వాహనాలకు ఎంతటి పేరు ప్రఖ్యాతులు వున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పలు రకాల మోడల్స్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న సంగతి తెలిసిందే. ఈ కంపెనీ వాహన వినియోగదారులు కోసం మరో క్రొత్తరకం బైక్‌ను సిద్ధం చేసింది. స్టన్నర్ సిబిఎఫ్ పేరుతో మార్కెట్‌లోకి వచ్చిన ఈ క్రొత్త వాహనాన్ని నెల్లూరులో హోండా కంపెనీ అధీకృత డీలరు అయిన శ్రీషిర్డీశ ఆటోమొబైల్స్ నిర్వాహకులు విడుదల చేశారు. క్రొత్త స్టన్నర్ బైక్‌లో అనేక ప్రత్యేకతలు వున్నట్లు షిర్డీశ ఆటో మొబైల్స్ ఎండి నిరంజన్‌రెడ్డి తెలిపారు. అత్యాధునికమైన 11 బిహెచ్‌పి హోండా ఇంజన్, 5స్పీడ్‌తో గల ఈ వాహనం ప్రయాణానికి ఎంతో సౌకర్యంగా వుంటుంది. ట్యూబ్‌లెస్ టైర్స్ కల్గిన స్టన్నర్ బైక్ వల్ల పంక్చర్‌లు ప్రయాణంలో కలిగే అసౌకర్యాలు తగ్గుతాయని, అల్లాయ్ వీల్స్ సదుపాయం ఈ వాహనానికి వుందన్నారు. ఎక్కడికక్కడ కుదుపులు లేకుండా, జారిపోవడం వంటివి జరగకుండా అవసరమైన చోట ఖచ్చితంగా వాహనాన్ని నిలిపేందుకు శక్తివంతమైన 240 ఎంఎం కెపాసిటి కల్గిన హైడ్రాలిక్ డిస్క్ బ్రేక్‌లు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా, ఎంతటి వేగవంతమైన స్థితిలోనైనా వాహనంపై పట్టును కల్గి కంట్రోల్ చేసే శక్తి ఈ క్రొత్తవాహనానికి వుందన్నారు. ఎంత దూరమైనా ప్రయాణించేందుకు వీలుగా సౌకర్యంగా వుండే సీట్. స్టన్నర్ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. రెండు రకాలుగా విభజించినట్లు వుండే సీట్ చూసేందుకు ఆకర్షణీయంగా వుండటమే కాకుండా సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన రీతిలో రూపొందించబడి వుంది. చక్కని ఫ్రంట్ బాడీ, ఫ్యూయల్ ట్యాంక్‌ను కలిగి వుండే స్టన్నర్ సిబిఎఫ్ బైకు స్పోర్ట్స్‌రెడ్, పెరల్‌స్పోర్టు ఎల్లో, బ్లాక్, స్పేస్ సిల్వర్ మెటాలిక్ తదితర రంగుల్లో లభిస్తున్నది. సెల్ఫ్‌డ్రమ్, సెల్ఫ్‌డిస్క్, కిక్‌డ్రమ్ సౌకర్యాలతో ఎవరికి నచ్చిన తీరులో వినియోగించుకొనేటట్లు ఈ క్రొత్త వాహనాన్ని హోండా కంపెనీ తయారు చేసింది. అన్ని వర్గాల ప్రజలు వాహనాలను వాడుతుంటారు. ఆయా వ్యక్తుల అభిరుచులు, సౌకర్యం, ఆర్థికస్థితిని బట్టి క్రొత్త వాహనాలను వినియోగంలోకి తేవడానికి వాహనాలను తయారుచేసే కంపెనీలు ప్రయత్నిస్తూ వుంటాయి. ముఖ్యంగా యువత వినియోగించేలా వాహనాలను రూపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జోరుగా హుషారుగా మేఘాలలో తెలిపోయేలా వాహనాలను వాడాలనుకొనే వారు, ఎప్పటికప్పుడు మార్కెట్‌లోకి క్రొత్తగా వచ్చే బైక్‌లపై ప్రయాణించాలని అనుకొనేవారు హోండా కంపెనీ నూతన ఉత్పత్తియైన స్టన్నర్ సిబిఎఫ్ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు.

బొమ్మను చేసి... ప్రాణం పోసి!





కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు తమ కుటుంబాలను పోషించుకొనేందుకు, కడుపు నింపుకొనేందుకు పలువురు వివిధ వృత్తుల పనులు చేసుకొని జీవిస్తుంటారు. అలాంటి వారిలో వినాయక విగ్రహాలు తయారు చేసే వారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కొన్నేళ్ల క్రిందట రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన కొందరు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో బొమ్మలు తయారు చేసి వాటిని విక్రయించడం ద్వారా జీవనం సాగిస్తున్నారు. నగరంలో పెద్దాసుపత్రి, రమేష్‌రెడ్డినగర్, కొండాయపాళెం గేట్ తదితర ప్రాంతాలలో వున్న వీరు మామూలు సమయాల్లో చిన్న చిన్న బొమ్మలు చేసుకొని ఊరూరా తిరిగి అమ్ముకొంటుంటారు. వినాయక చవితి వస్తుందంటే మాత్రం వీరికి నిజంగా పండుగే. పడిన కష్టానికి తగిన ఆదాయం. వినాయక చవితికి అవసరమైన విగ్రహాలను నిర్వాహకుల కోరిన మేరకు వారికి నచ్చిన రీతిలో తయారు చేసి అందిస్తుంటారు. గణేశుని బొమ్మల తయారీ వల్ల తమలోని కళాత్మకతకు పదును పెట్టుకోవడంతో పాటు జేబులు నిండుతుండడంతో నెలరోజులు ముందు నుంచే వినాయక చవితిని దృష్టిలో వుంచుకొని వివిధ రూపాలలో బొజ్జ గణపయ్యను అందంగా ఆకర్షణీయమైన రంగులతో ముస్తాబు చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరి పీచు తదితర వస్తువులను ఉపయోగించి చేసే భారీ వినాయక విగ్రహాలు ఎంతో అందంగా తయారవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నగరంలోని పలు ప్రాంతాలలో ఈ బొమ్మలను తయారు చేయడమే కాకుండా జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాలలో రాజస్థాన్ కళాకారులతోపాటు, చెన్నై, కంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబాలు రేయిపగలు శ్రమించి గణపతి విగ్రహాల రూపకల్పనలో వుంటాయి. ముందుగా విడిభాగాలను సిద్ధం చేసుకొని, అనంతరం అనుకొన్న విధంగా పూర్తి ఆకారం సంతరించుకొనేలా చేయడంలో వీరి నైపుణ్యం అబ్బురపరుస్తుంది. ఇళ్లలో పూజించుకొనేందుకు పెట్టుకొనే చిన్న చిన్న వినాయక విగ్రహాలు, ఐదు అడుగుల విగ్రహాల నుంచి ఇరవై అడుగుల పైబడిన విగ్రహాలను గణేశ్ ఉత్సవాల నిర్వాహకుల కోరికపై, ఆర్డర్ల ప్రకారం మామూలు గణేశుని రూపానికి భిన్నంగా శివ పార్వతులతో కొలువు వుండే విగ్రహాలు, షిర్డీబాబా రూపంలో వుండే విగ్రహాలు ఇలా పలు రూపాలలో తమ ఊహలకు అనుగుణంగా వినాయక విగ్రహాలను తయారు చేస్తుంటారు. ఇటీవల ముడి పదార్థాల ధరలు పెరిగి గతంలో లభిస్తున్న ఆదాయం తగ్గిందని విగ్రహాల తయారీదారులు వాపోతున్నారు.

అవినీతి ముందు తలవంచిన నీతి!



పదవీ విరమణ చేస్తున్న ఎసిబి డిఎస్పీ చౌదరిని సన్మానిస్తున్న నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరారెడ్డి.

ఇది కలికాలం... అవినీతిపరులు విజృంభించే కాలం. ఎక్కడోక్కడ నీతి పరులు బతికున్నా వారి పనిపట్టే కాలం. గడచిన ఆరేళ్లుగా జిల్లాలో అవినీతి అధికారుల పాలిట సింహ స్వప్నంగా నిలచిన ఎసిబి డిఎస్పీ చౌదరి 31వ తేదీ పదవీ విరమణ చేశారు. చౌదరి సర్వీసును ఏడాదిపాటు పొడిగించమని ఎసిబి డిజి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే ఈ ప్రతిపాదనకు చివరి దశలో అవినీతి శక్తులు అడ్డుపడ్డాయి. పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వకుండా చేశాయి.

2002లో ఎసిబి డిఎస్పీగా నెల్లూరులో పదవీ బాధ్యతలు తీసుకొన్న చౌదరి వ్యూహాత్మక దాడులతో అవినీతి పరులైన అధికారులు, ఉద్యోగులకు కంటి మీద కునుకు లేకుండా చేశారు. ఈ ఆరేళ్ల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న 50 మంది అధికారులు, వుద్యోగులను అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన మరో 70 మంది అధికారులపై

చౌదరి పదవీకాలం పొడిగింపును అడ్డుకొన్న రాజకీయ శక్తులు

కేసులు నమోదు చేశారు. కోట్ల రూపాయల అవినీతి సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యేట్లు చూశారు. జిల్లాలో అవినీతి నిరోధక శాఖపై ప్రజలకు అవగాహన పెంపొందించి, తమ చుట్టూ జరిగే అవినీతిపై ఫిర్యాదు చేసేలా చేయడంలో కృతకృత్యులయ్యారు. చౌదరి పదవీ విరమణ చేస్తున్నారని తెలిసి 200 మంది సామాన్య పౌరులు ఎసిబి కార్యాలయానికి వచ్చి ఆయన్ను అభినందిస్తూ కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో జిల్లా ప్రజలు, సిబ్బంది బాగా సహకరించారు. కొన్నిసార్లు నా ప్రవర్తనతో ఉద్యోగులకు విసుగు పుట్టించి వుండవచ్చన్నారు. ఎసిబి చౌదరిని నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరారెడ్డి సన్మానించారు. పోలీసుశాఖలోనే చౌదరి ప్రత్యేక మనిషంటూ శ్లాఘించారు. ఇన్ఛార్జి ఎసిబి డిఎస్పీ శ్రీరామచంద్రరావు, చిత్తూరు సిఐ అల్లాబక్షు, నెల్లూరు నగర సిఐ వీరాంజనేయరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ముదనష్టపు మురికి మాయమయ్యే దెన్నడు?



నెల్లూరు వన్‌టౌన్ ప్రాంతంలోని ఒకవీధిలో మురికి కాల్వల దుస్థితి.

కాలమేదైనా నెల్లూరు నగరాన్ని మురికి వీడడం లేదు. ఎండాకాలం, వర్షాకాలమంటూ తేడా లేకుండా నగరంలోని డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీని మూలంగా రోడ్లలో అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా వుంది. నెల్లూరు వన్‌టౌన్‌లో డ్రైనేజి గబ్బు తీవ్రత కాస్త ఎక్కువేననాలి. ఇక్కడ ప్రతినిత్యం డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల వాటి పొట్ట పగిలి రోడ్లపై

పుత్ర మాటలు చెబుతున్న నేతలు

మురికి నీరు ప్రవహిస్తూనే వుంటుంది. ములుమూడి బస్టాండ్, అగ్గిపేట, కామాటివీధి, గిడ్డంగివీధి, కొరడావీధి, గర్నివీధి, ఐండావీధి, పొనగలరాజావీధి, కుక్కలగుంట, కోటమిట్ట, ఆచారివీధుల్లో డ్రైనేజి నీళ్లు ఏదో ఒక సమయంలో రోడ్ల మీద ప్రవహించి గబ్బు రేపుతుంటాయి. వహాబ్‌పేట, అనిత హాల్ వీధుల్లో వర్షపునీటిలా డ్రైనేజి నీళ్లు నిత్యం నిలబడి వుంటున్నాయి. కలెక్టరేట్ ముంగిట ఇదే పరిస్థితి కొనసాగుతుంది. దీనికితోడు పేరుకపోయిన చెత్తాచెదారాలు నగర ప్రజలను వ్యాధిగ్రస్తులను చేస్తున్నాయి. గదచిన రెండు నెలల్లో లక్ష మంది నగర పౌరులకు జ్వరాలురాగా, 20వేల మంది నేటికీ కామెర్లతో బాధపడుతున్నారు. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో మెదడువాపు వ్యాధి, డెంగ్యూ విస్తరిల్లే అవకాశం

కొరవ 14వ పేజీలో

SANKAR
Auto Mall
TAFE
Your's Sankar : 98490 48484
Opp : Town Hall, Nellore.

కళ్యాణం వైభోగమే...



కలెక్టరేట్ పరిపాలనాధికారి వేలూరు శ్రీనివాసులు కుమారుడు శ్రీరామ్ - స్రవంతిల పెళ్లి ఆగస్టు 21తేది నెల్లూరు సోమిశెట్టి కళ్యాణ మండపంలో జరిగింది.



ఒంగోలు ఎన్‌సిసిలో సూపరింటెండెంట్ వల్లటూరు వెంకటేశ్వర్లు నాయుడు కుమార్తె లావణ్య, కమలాకర్‌ల వివాహం ఆగస్టు 8వ తేది నెల్లూరు భక్తవత్సలనగర్‌లోని బొల్లినేని చెంచయ్యనాయుడు కళ్యాణ మండపంలో జరిగింది.



రిటైర్డ్ తహసీల్దార్ రాళ్లపల్లి రామసుబ్బారావు కుమారుడు ఉపేంద్ర, పద్మజా శ్రీలలితల వివాహం ఆగస్టు 24తేది గుంటూరులో జరిగింది.



బిసిల నాయకుడు ఉదయగిరి నరసింహులు గౌడ్ కుమార్తె డాక్టర్ రాజ్యలక్ష్మి, ఛార్టర్డ్ అకౌంటెంట్ సునీల్‌కుమార్‌గౌడ్‌ల వివాహం ఆగస్టు 22తేది నెల్లూరు అచ్యుత సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో జరిగింది.

వారఫలాలు

తేది 6-9-2008 నుంచి 12-9-2008 వరకు సింహంలో రవి, శనులు; కన్యలో కుజ, బుధ, శుక్రులు; ధనస్సులో గురువు; మకరంలో రాహువు; కర్కాటకంలో కేతువు; వృశ్చిక, ధనుర్మకరాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

శుభముహూర్తాలు లేవు.

సెప్టెంబరు తిథులు
భాద్రపద శుద్ధ

6	శని	సప్తమి	పూర్తిగా
7	ఆది	సప్తమి	ఉ. 6.11 గం.ల.వ
8	సోమ	అష్టమి	ఉ.8.36 గం.ల.వ
9	మంగళ	నవమి	ఉ.10.58గం.ల.వ
10	బుధ	దశమి	మ.1.02గం.ల.వ
11	గురు	ఏకాదశి	మ.2.37గం.ల.వ
12	శుక్ర	ద్వాదశి	మ.3.35గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

అన్ని పనులు చక్కగా కూడివస్తాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. సమాజంలో గౌరవాభి పరిచయం ఏర్పడుతుంది. ఋణాలు తీరుతాయి. చాలాకాలం తర్వాత పాత మిత్రుల్ని కలుసుకొంటారు. భార్యాభర్తల నడుమ చిన్న చిన్న సమస్యలకవకాశం కలదు. ఆధ్యాత్మిక చింతనలో పాలు పంచుకొంటారు. వివాహం కాని వారికి మంచి అవకాశాలు. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి. రాజకీయులకు మంచి శుభకరమైన రోజులు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొంటాయి. సంతానం మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. సోదరుల నుండి సాయం చక్కగా అందుతుంది. ధన విషయంలోని కట కట ఇబ్బందులు తొలగుతాయి. సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. ఆస్తి సంబంధిత విషయాల్లో జాగ్రత్త అవసరం. మిత్రులు సాయమందిస్తారు. ప్రభుత్వ సంబంధిత పనులు చక్కగా జరుగుతాయి.



మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

సంతానం కోరిన రీతిలో అన్నివనులు చక్కబరుస్తారు. భార్యాభర్తల మధ్య అన్యోన్యత, అనురాగం వృద్ధి అవుతుంది. అనుకొన్న రీతిలో అన్ని పనులు సక్రమంగా జరుగుతాయి. శరీరం అలసట మొదలైనవి తగ్గుముఖం పడతాయి. అప్పులు తీరుస్తారు. పెద్దల సాయం అందుతుంది. ధనాదాయం బాగా అందుతుంది. రాజకీయులకు ప్రోత్సాహకరమైన కాలం. దైవ పుణ్య కార్యాల్లో పాల్గొంటారు. దూరదేశీయుల మూలంగా లాభాలు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

మంచి మాటకారితనం వల్ల అన్ని పనులు చక్కగా నెరవేర్చుకొంటారు. అలసట అధికం. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం అభివృద్ధి పనులకు అంచనాలు వేస్తారు. సంఘంలో ప్రముఖుల పరిచయాలు, సహాయాలు సూచించబడుతుంది. సోదరుల తోడ్పాటు వుంటుంది. తల్లి ఆరోగ్యం ఆందోళనకరం. మనస్సు డోలాయమానంగా వుంటుంది. ప్రభుత్వ సంబంధిత పనులు చక్కబడతాయి. వ్యాపారులకు మంచి లాభావకాశాలు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆత్మస్థైర్యం పెరుగుతుంది. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలున్నా సుఖసంతోషాలకు లోపం వుండదు. సోదరుల సాయం చక్కగా అందుతుంది. చేతిలో డబ్బు బాగా ఆడుతుంది. సంతానం మీ అభిరుచులకు తగినట్లుగా నడుచుకొంటారు. దగ్గరి ప్రయాణాలు సుఖంగా జరుగుతాయి. అయినా అలసట, ఖర్చు కానవస్తుంది. నూతన వస్త్రాభరణాలు కొంటారు. రాజకీయుల్లో నూతనోత్సాహం కానవస్తుంది.




కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

సంతానం భవిష్యత్తు గురించి అధికంగా ఆలోచిస్తారు. అనవసరపు వత్తిడులు, మానసిక ఆందోళన చోటుచేసుకొంటుంది. ప్రమాదాలు, గాయాలు జాగ్రత్త. కళత్రసంబంధం చక్కగా వుంటుంది. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. కుటుంబంలో సుఖమయ వాతావరణం వుంటుంది. ప్రభుత్వ సంబంధిత పనుల్లో ఇబ్బందులు, చికాకు వుండవచ్చు. బంధుమిత్రుల రాక సంతోషాన్నిస్తుంది. వ్యాపారులకు పోటీలు తగ్గుముఖం పడతాయి.



తుల
(చిత్త 3,4పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. పరస్పరం అరుదగ్గ వస్తు ఆడంబర ఖర్చులు తగ్గించుకొంటారు. అర్ధంపడి ఆగిపోయిన పనులు తిరిగి పూర్తిచేసుకొంటారు. ఆత్మస్థైర్యం పెరుగుతుంది. సోదరులతో సత్సంబంధాలు దెబ్బతింటాయి. ఖర్చులు అధికం. దూరప్రయాణాలు చేయకుండడం మంచిది. ఇతరుల సాయం మీరు కోరిన రీతిలో లభిస్తుంది. వ్యాపారులకు నూతన మిత్రులు లభిస్తారు. బాకీలు వసూలవుతాయి. భాగస్వామ్యం లాభిస్తుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్యం బాగా వుంటుంది. అయినా పనిభారం, అలసట అధికం. ధనాదాయం అపరిమితార్థాల వుంటుంది. కుటుంబంలోని సమస్యలు, కలతలు తగ్గుముఖం పడతాయి. సోదరుల సాయం అందుతుంది. వారసత్వ ఆస్తులకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకొంటారు. స్త్రీలకు ఆరోగ్య విషయంలో ఉదర సంబంధ బాధలుంటాయి. బంధువుల మధ్య గౌరవ మర్యాదలు పెరుగుతాయి. నిరుద్యోగులకు నూతన అవకాశాలు.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వపాదం)

వారాంతంలో అనారోగ్య బాధలుండవచ్చు. అధిక ఖర్చులు మనోవేదననిస్తాయి. ప్రయాణాలకై ఎక్కువగా వెచ్చిస్తారు. చేసిన భార్యాభర్తల సంబంధర సాధారణ పరిస్థితికి చేరుకోవచ్చు. ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త వహించాలి. అనవసరపు భయం, తీవ్ర మనస్తాపం, పనిభారం కానవస్తుంది. ఇరుగుపొరుగు వారి నడుమ గౌరవమర్యాదలుంటాయి. గృహ, వాహన సంబంధిత ఖర్చులుండవచ్చు. రాజకీయులకు, ఉద్యోగులకు బాగాలేదు.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఉదర సంబంధిత బాధలుంటాయి. నిద్రలేమి, అలసట వుండవచ్చు. ఆగిపోయిన పనుల్ని హుషారుగా నిర్వహిస్తారు. ధనాదాయం తృప్తికరంగా వుంటుంది. ఖర్చులు సామాన్యం. కుటుంబసభ్యులతో కలసి బాగా కాలక్షేపం చేస్తారు. ప్రముఖుల పరిచయం ఏర్పడుతుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదు. సోదరులు తగిన రీతిలో సాయమందిస్తారు. ప్రయాణాలు సంతోషకరంగా ముగుస్తాయి. బాకీలు వసూలవుతాయి.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కన్నెపిల్లలకు శుభ సమయం కాదు. శారీరక బాధలంటాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయి. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమవుతాయి. సోదరుల సాయం చక్కగా అందుతుంది. చిర కాల మిత్రులు కలసివస్తారు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. సంఘం గౌరవమర్యాదలు బాగుంటాయి. వాహన సంబంధంగా ఖర్చులేర్పడవచ్చు. గృహిణులకు శ్రమ.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

గృహనిర్మాణ కార్యాల్లో నిమగ్నమవుతారు. దాంపత్యసుఖం చక్కగా వుంటుంది. ఇన్ని రోజులుగా వున్న నిర్బంధాలు, సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. చిరుద్యోగులకు, నిరుద్యోగులకు మంచి ఉద్యోగప్రాప్తి. వ్యాపారంలో చక్కని మాటకారితనంతో పనులు సాధించుకొంటారు. మంచి లాభావకాశాలు. నూతన కాంట్రాక్టులు, ఏజెన్సీలు తీసుకొంటారు. పైవారి మెప్పుదలతో ఉద్యోగులు సుఖంగా పనులు నిర్వహిస్తారు.

చూపీలు శుభకరం... పోట్లు భయానకం!

డా॥ఎ.వి.శ్రీదేవి హైదరాబాద్

* వాస్తులో చూపులు, పోట్లు అంటే ఏమిటి? వాటి ప్రభావాలు ఎలా వుంటాయి?

చూపులు శుభాల్ని, పోట్లు కష్టాల్ని కలిగిస్తాయి. తూర్పు, ఉత్తరాలు ఈశాన్యం వీధి తగిలితే 'చూపు', తూర్పు ఆగ్నేయం, ఉత్తరం వాయువ్యం వీధి తగిలితే 'పోటు' అంటారు.

వి.హెచ్.రవీంద్ర కావలి

* మాది తూర్పు వీధి. మరే వీధులు కలవవు. మేము తూర్పు అంగళ్లు, ఉత్తరం గృహం నిర్మించుకున్నాము.

'ఏక ప్రమాణ రహదారి కోణం' ఒకే వీధి వున్నట్లయితే ఇలా అంటారు. ఇలా ఒకే వీధి వున్నప్పుడు నాలుగు గళ్ల మధ్య రహదారిని ఏర్పరచుకొని తూర్పు ఇల్లే నిర్మించుకోవాలి. ఉత్తర గృహాన్ని నిర్మించుకోకూడదు.

కె.వి.ఎం.నాయుడు చేజర్ల

* మా ఇల్లు తూర్పు వీధిపై వున్నది. ఇంటి ఆగ్నేయంలో, ఈశాన్యంలో వీధులున్నాయి. అంగళ్లు ఎక్కడ నిర్మించుకోవాలి?

ఆగ్నేయస్థానమైన తూర్పు గృహ నిర్మాణం ప్రశస్తం. అంగళ్లు ఆగ్నేయం నుంచి నైరుతి వైపు వెళుతున్న దక్షిణ వీధివైపు నిర్మించుకోవాలి. ఉత్తరం వీధిలో నిర్మించరాదు.

ఆర్.సుమతినాధన్ నాయుడుపేట

* ఉత్తరం వీధి తగిలితే చాలా మంచిదని వారు ఇల్లు కట్టారు. ఆర్నెల్లు తిరక్కుండానే పక్షవాతానికి గురైనారు.

ఉత్తరం ఈశాన్యం మంచిది. వాయువ్యం మహా చెడ్డది. మీకు వాయువ్యం వీధి తగిలింది. అందువల్ల ఇట్లా జరిగింది.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

టి.శ్రీమహాలక్ష్మి పెనుగొండ

* మాది దక్షిణం ఇల్లు. వదమర వైపు వెళ్తున్న రోడ్డు మా ప్రహరీకి తగులుతున్నది. అది మంచిదే అని సిద్ధాంతి చెప్పారు.

అది నైరుతి నుంచి వాయువ్యం వెళుతున్న పశ్చిమం రోడ్డు. అది మీకు నైరుతి వీధి పోటువుతుంది. అలా తగలడం శ్రేయస్కరం కాదు. కష్టం - నష్టం - ముదనష్టపు ఫలితాలుంటాయి.

ఎ.శ్రీనివాసగౌడ్ ఆదోని

* ఆధునిక వాస్తు గ్రంథాల్లో ఇంటికి తగులుతున్న అన్ని వీధులను 'పోట్లు'గానే చెప్పారు కదా?

చూపుకు, పోటుకు వారికి తేడా తెలియక అలా చెప్పారు. అది తప్పు.

సి.సుమిత్రాదేవి చెన్నై

* మాది ఉత్తరం ప్లాటు, తూర్పు వీధి కూడా వుంది. అంటే ఈశాన్యం బ్లాకన్నమాట. ఏమాత్రం అభివృద్ధి లేదు. ఎందువల్ల?

ప్లాను ఏరియా ఫోటో చూశాను. ఈశాన్యం బ్లాకు ప్లాటయినప్పటికీ తూర్పు వీధి ఉత్తరం వీధిలా కొనసాగలేదు. అందువల్ల ఈశాన్యం బ్లాకు ఫలితాలు మీ ప్లాటుకు దక్కవు.

పి.సుబ్రహ్మణ్యం చెన్నై

* ఇంటికి నాలుగు రోడ్లున్నాయి. మధ్య హాలు నిర్మాణం జరుగుతున్నది. ఎన్ని ద్వారాలు పెట్టమంటారు.

తూర్పు, పడమర ద్వారాలు వంశ వర్ధనం, ఉత్తరం, దక్షిణం ద్వారాలు మహలక్ష్మీ కటాక్షం, నలుదిశలా హాలులో ద్వారాలు సర్వశుభ లక్షణం. ఏది కావాలో మీరే తేల్చుకోండి. అయితే ప్రహరీకి ఒకే ప్రవేశ ద్వారం మాత్రమే వుండాలి.

కవిత

"వెయిట్ అండ్ సీ"

"ప్రజారాజ్యం" "చిరు" పార్టీ సంకేతం
ఉద్వేగం - ఉత్సాహం - ఉల్లాసం -
ఊరడింపులతో ప్రజారాజ్యం - ప్రజాం
కితం - అభిమతం - అన్నాడు "చిరు"
త్రివర్ణ పతాకంలోని రంగులు - హంగులు
మేళవించి - చేయించాడు - జెండా
"అజెండా"తో తినిపించాడు - కలకండ
"జెండా" కాపీ కొట్టినట్టు కాకుండా - కావి
రంగు ఎర్రరంగుగా మార్చి - కమ్యూనిజం
చేర్చి - చక్రాన్ని సూర్యునిగా మలచి
త్యాగం - పచ్చదనం - స్వచ్ఛతకు -
తిరుగుబాటుకు - కాంతి వికాసానికి
ప్రతీకగా "ప్రజారాజ్యం" ఆవిర్భవించి
నట్లుగా ప్రకటించాడు - థ్రిల్ - సస్పెన్స్
కొంత సమయం జోడిస్తూ.
రాజకీయానికి రాకముందే రాజకీయుల
మెళుకువలు వంటబడ్డాయి మరి
ప్రజలే పాలకులు తానేమొ కేవలం
వారి ఆజ్ఞలను శిరసావహించే ఓ
నేస్తం అన్నాడు. అంతా బావుంది.
"చిరు"కు వచ్చిన జనం - ప్రభంజనం
అయితే "చిరు" రాజ్యం - అవిభాజ్యమా
"చిరు" భోజ్యమా - ప్రగతి శీలక రాజ్యమా
కాస్తంత వేచి చూడాలి - వెయిట్ అండ్ సీ!

- బి.కృష్ణమాచారి, బి.ఎ., నెల్లూరు.

అభివృద్ధికి ఆమడ దూరంలో 1వ డివిజన్!

నెల్లూరు కార్పొరేషన్ స్థాయికి ఎదిగినా కూడా డివిజన్లలో పలు సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయి. పాలకవర్గంలో విభేదాలు తలెత్తడం, పరిపాలన గాడి తప్పడం వంటి కారణాలు డివిజన్ల అభివృద్ధికి శాపంగా పరిణమిస్తున్నాయి. వీటి ఫలితంగా డివిజన్లలో అభివృద్ధి జరగకపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సిన దుస్థితి నెలకొనివుంది. నగరంలోని ఒకటవ డివిజన్‌లో దాదాపు 17 వేల నుంచి 20 వేల జనాభా నివశిస్తున్నారు. వీరందరికి అవసరమైన రక్షిత మంచి నీరు, డ్రైనేజీ, సిమెంటు రోడ్లు తదితర సదుపాయాలు కల్పించడంలో మునిసిపల్ కార్పొరేటర్‌తో పాటు అధికారులు కూడా పూర్తిగా వైఫల్యం చెందారు. ఒకటవ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన మందవ రాణి తెలుగుదేశంపార్టీకి చెందిన వారు కావడం వల్ల డివిజన్ అభివృద్ధికి కార్పొరేషన్ పాలక వర్గంలో ఆశించిన మేర నిధులు కేటాయించలేదన్న ప్రచారం కూడా జరుగుతున్నది.


ఈ డివిజన్ పరిధిలో వెంకటేశ్వరపురంలోని జనార్దన్‌రెడ్డి కాలనీ, రాజీవ్‌గాంధీ గిరిజన సంఘం వస్తాయి. వెంకటేశ్వరపురం ఉత్తర భాగం మొత్తం 50వ డివిజన్ పరిధిలో చేర్చడం వల్ల అభివృద్ధి విషయంలో కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. అది కాకుండా కార్పొరేటర్ స్థానికంగా నివాసం లేకపోవడం వల్ల స్థానిక సమస్యలు గురించి తెలుసుకోలేక పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ డివిజన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరా కోసం 1988 సంవత్సరంలో వాటర్ ట్యాంక్‌ను నిర్మించడం జరిగింది. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ పై భాగం పూర్తిగా పగుళ్లు వారాయి. ట్యాంకు పై భాగానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మెట్ల పైతం దెబ్బతిని పోవడం వల్ల ట్యాంకును శుభ్రం చేసే అవకాశం లేకుండా పోయింది. మురికి నీరు పోయేందుకు వీలు లేకపోవడం వల్ల నివాసాల మధ్యలో పందులు గుంపులుగా చేరి స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి కారణంగా చిన్న పిలల్లలకు మెదడువాపు వ్యాధి సోకే ప్రమాదముంది.

ప్రక్కనే పెన్నానది వున్నా జనార్దన్‌రెడ్డి కాలనీలో త్రాగునీటి సరఫరా రెండు రోజులుకోసారి అవుతుందని స్థానికులు చెప్పారు. అలాగే ఒక వైపు మాత్రమే సిమెంటు రోడ్లు వేసి మిగిలిన రోడ్ల గురించి పట్టించుకోలేదు. కార్పొరేటర్ డివిజన్ అభివృద్ధి గురించి ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదంటూ స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధి, కార్పొరేటర్ చేసిన కార్యక్రమాలు గురించి స్థానికులు వెల్లడించిన అభిప్రాయాలు.




డివిజన్‌లో పందుల స్వైరవిహారం.



ఇళ్ల ముందే పడుకొని వున్న పందులు.

పట్టించుకొనేవారు లేరు

1వ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి గురించి పట్టించుకొనే దిక్కు లేకుండా పోయారు. జనార్దన్‌రెడ్డి కాలనీల్లో నివాసాల మధ్య పందులు స్వైర విహారం చేస్తున్నా వీటిని నిర్మూలించేందుకు కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్ చర్యలు చేపట్టలేదు. త్రాగునీటి



సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదు. కాలనీలోని రోడ్లు దుస్థితిలో వున్నాయి. అన్ని డివిజన్‌లు అభివృద్ధి చెందుతుంటే 1వ డివిజన్ మాత్రం అందుకు భిన్నంగా వుంది.

అరుణాచలం, స్థానికుడు

అరకొర అభివృద్ధి

ఒకటవ డివిజన్ పరిధిలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో అరకొర అభివృద్ధి మాత్రమే జరిగింది. మా డివిజన్ నుంచి తెలుగుదేశం కార్పొరేటర్ మందవరాణి గెలుపొందారు. ఆమె గెలుపొందిన తర్వాత పూర్తి సమయం డివిజన్‌పై కేటాయించ లేకపోయారు. దీంతో స్థానిక ప్రజల్లో కూడా కొంత అసంతృప్తి వుంది. సిమెంటు రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు త్రాగునీటి సరఫరా, డ్రైనేజి తదితర సమస్యలు డివిజన్‌లో వున్నాయి.




షేక్ బాష, స్థానికుడు

నెల్లూరు సెంట్రల్ జైలులో...

నిబంధనలు తుంగలో తొక్కారు!

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల విడుదలకు ఉత్తర్వులు జారీ చేసింది. జైళ్లలో సత్ప్రవర్తన కలిగి, జైలు అధికారులకు పూర్తిగా సహకరించిన ఖైదీలను విడుదల చేయడం కూడా జరిగింది. నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి ఖైదీల విడుదలకు అధికారులు 40 మందిని ముందుగా ఎంపిక చేశారు. శిక్షాకాలంలో సగభాగం పూర్తి చేసిన వారిని ఎంపిక చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కుటుంబసభ్యులకు దూరంగా వుంటూ వచ్చిన ఖైదీలను విడుదల చేయడంలో కూడా జైలు సూపరింటెండెంట్ భారీ స్థాయిలో నగదు వసూళ్లకు పూనుకోవడం జరిగింది.

ఖైదీల విడుదలకు జైలు అధికారులు ప్రతి నెల ఐదు మార్కులు వేస్తుంటారు. మార్కులు తక్కువగా వున్న ఖైదీలు సత్ప్రవర్తన లేని వారని అర్థం. దీనిని ఆసరాగా చేసుకొని విడుదలకు అర్హులైన ఖైదీల నుంచి ముందుగా బేరసారాలు కుదుర్చుకుని ఈనెల 14వ తేదిన కొంత మందిని విడుదల కూడా చేశారు. అయితే మార్కులు వేసేందుకు అర్హులుగా వున్న ఖైదీలు అందరూ ఇవ్వనికారణంగా విడుదల చేయకుండా నిలిపివేశారు. ఒకే కేసులో ఒకే శిక్షపడిన ఇద్దరు ఖైదీలలో ఒకరిని విడుదల చేసి మరొకరిని విడుదల చేయకుండా జైలు సూపరింటెండెంట్ త్రొక్కిపెట్టారు. దీంతో నిబంధనల ప్రకారం విడుదల కావాల్సిన ఖైదీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా జైల్లో మగ్గుతున్నాడు.



వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండలం ఎన్నవాడ గ్రామానికి చెందిన సిహెచ్. నరసింహులు, సి.హెచ్. పెంచలయ్య అనే అన్నదమ్ములకు ఒక ఘర్షణ కేసుకు సంబంధించి ఎనిమిదేళ్ల జైలు శిక్ష పడింది. గత నాలుగేళ్లుగా వీరు జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ప్రభుత్వం అర్హులైన ఖైదీలను విడుదల చేస్తామని ప్రకటించిన నాటి నుండి వీరు విడుదల అవుతారని ఎంతో ఆశతో ఎదురు చూశారు. కుటుంబ సభ్యులు కూడా అన్నదమ్ములిద్దరు జైలు నుంచి వస్తారని జైలు ఆవరణలో పొద్దుపోయే వరకు ఎదురుచూస్తే చివరకు అన్నను మాత్రమే విడుదల చేసి తమ్ముడు పెంచలయ్యను మాత్రం విడుదల కాకుండా చూశారు. జైలు సిబ్బంది ప్రభుత్వ సంకల్పానికి జైలు అధికారులు ఎలా తూట్లు పొడుస్తున్నారో ఈ సంఘటనను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఒకే కేసులో శిక్ష పడిన ఇద్దరిలో ఒకరిని విడుదల చేసి మరొకరిని విడుదల చేయకూడదన్న ఉత్తర్వులు ఏమైనా ప్రభుత్వం జారీ చేసిందేమో జైలు సూపరింటెండెంట్‌కే తెలియాలి. జైల్లో వున్న పెంచలయ్య తనను ఎందుకు విడుదల చేయకుండా నిలిపి వేసారని జైలు సిబ్బందిని అడిగితే కంప్యూటర్‌లో పేరు సరిగా నమోదు కాలేదంటూ అస్పష్టమైన సమాధానం చెప్పినట్లు తెలిసింది. ఇదంతా కూడా పెంచలయ్య నుంచి నగదు వసూలు చేసుకొనేందుకు సూపరింటెండెంట్ ఆడుతున్న నాటకంగా భావించాల్సి వస్తుంది. ఖైదీల విడుదలకు సంబంధించి జ్యుడీషియల్ అధికారులు విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయి. అర్హులకు న్యాయం చేకూరుతుంది.

బయటకొస్తే ఖైదీల జల్సా!

ఇది ఇలా వుండగా జైలు నుంచి అనారోగ్యం బాగోలేదని బయట ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందుతుంటారు కొందరు ఖైదీలు. అయితే ఈ ఖైదీలు

తరువ 14వ పేజీలో

చార్మి సంతోషం



గ్లామర్ ప్రదర్శనతో పాటు మంచి హావ భావాలు ప్రదర్శించే నటించగల నటిగా చార్మి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంది. 16డేస్, కౌసల్య...సుప్రజ...రామ చిత్రాల్లో నటిస్తూ బిజీగా వుంది. తాను చేస్తున్న పాత్రలు, కెరీర్ గూర్చి 16డేస్ షూటింగ్ గ్యాప్‌లో వివరించింది. నేను చేస్తున్న పాత్రలన్నీ ప్రేక్షకులు నచ్చే విధంగా వుంటాయి. 16డేస్‌లో నేను పోషిస్తున్న పాత్ర థ్రిల్ కలిగిస్తుంది. మంత్ర తర్వాత అంతటి పేరును తెచ్చిపెడుతుంది. కౌసల్య...సుప్రజ...రామ చిత్రంలో అల్లరి అమ్మాయి పాత్ర చేస్తున్నాను. అది నా మనసుకు దగ్గరగా వుంటుంది. ఇక నా కెరీర్ విషయానికి వస్తే తెలుగు ప్రేక్షకుల ఆదరాభిమానాలు, దర్శక, నిర్మాతల ప్రోత్సాహం వల్ల సంతృప్తికరంగానే నడుస్తోంది. ఇంతదాకా నేను చేసిన చిత్రాల బాక్సాఫీసు ఫలితం ఎలా వున్నా ఆర్టిస్టుగా ప్రేక్షకులు నాకు మంచి మార్కులే వేశారంది.

బాలీవుడ్‌కు వెళ్లనంటున్న నయన



సెల్యూట్ చిత్రంలో అందాల ఆరబోత తర్వాత హీరోయిన్ నయనతారకు తమిళంలో అవకాశాలు పెరిగాయి. సీనియర్ హీరోలతోనే ఆమె నటిస్తుందన్న విమర్శలపై స్పందించమనగా... నేను సీనియర్ హీరోలకే సూటవుతానని, వాళ్ల సరసన నటించడానికే మొగ్గు చూపుతాననే వార్తల్లో వాస్తవం లేదు. తమిళంలో రజనీకాంత్‌తోపాటు, తెలుగులో యువ హీరోల సరసన నటిస్తున్నాను. ఈ మధ్య నేను బాలీవుడ్‌కు వెళ్తున్నట్లు కొందరు ప్రచారం మొదలెట్టారు. అక్కడకు వెళ్లాల్సిన అవసరమైతే నాకు లేదు. నేను దక్షిణాదిలో బిజీ హీరోయిన్‌ను. ఇక్కడ సంతోషంగా వున్నాను. హాయిగా పని చేసుకోగలుగుతున్నానని నయనతార స్పష్టం చేసింది.

బిత్తరపోయిన రైమా!



బాలీవుడ్ హీరోయిన్ రైమాసేన్‌ను, ఓ అభిమాని ఇటీవల గత్తరపెట్టాడు. మామూలుగా సినిమా హీరోయిన్లంటే కుర్రకారుకు వెర్రి వ్యామోహముంటుంది. అవకాశం వస్తే అందరూ హీరోయిన్లనే పెళ్లాడాలనుకొంటారు. ఓ అభిమాని రైమాసేన్ పర్సనల్ ఫోన్ నెంబరు సంపాదించాడు. అంతే రోజూ ఆమెకు ఫోన్ చేసి నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను... పెళ్లి చేసుకొంటాను అని వేధించడం మొదలు పెట్టాడు. అంతటితో ఆగకుండా ఒకరోజు సరాసరి ఇంట్లో ఎవరూ లేకపోవడం చూసి నేరుగా రైమా ఇంట్లోకి దూకి 'ఐలవ్‌యూ' చెప్పేశాడు. దీంతో వణికిపోయిన రైమా అతి కష్టం మీద పని మనుషుల సహాయంతో అతనిని బయటకు పంపించగలిగింది. ఎక్కడికైనా షూటింగులకు వెళ్లినా తనను గత్తరపెట్టిన అభిమాని వస్తాడేమోనని భయపడి చస్తుందట.

కమల్ సరసన త్రిష




గ్లామర్ హీరోయిన్ త్రిష తెలుగులో అగ్ర హీరోలందరి సరసన నటించినప్పటికీ తమిళంలో సీనియర్ నటుల సరసన ఇంతవరకు చేయలేదు. ఈ లోటును భర్తీ చేయడానికా అన్నట్లు ఇప్పుడు త్రిషకు సూపర్ ఆఫర్ వచ్చింది. అగ్రనటుడు కమల్‌హాసన్ నటించనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మర్మయోగి'లో హీరోయిన్‌గా త్రిషకు అవకాశం లభించింది. ముందుగా ఈ పాత్రకు శ్రియ, పద్మప్రియల పేర్లు వినపడినప్పటికీ అనూహ్యంగా త్రిష తెరమీదకు వచ్చింది. కమల్ సరసన నటించను ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న త్రిష ఈ సినిమాకు 100 రోజుల కాల్‌షీట్స్‌ను ఇచ్చింది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా కమల్‌హాసన్ చిత్రంలో నటిస్తే మంచి పబ్లిసిటీ లభిస్తుందన్న ఆశతో త్రిష ఈ చిత్రాన్ని ఒప్పుకొన్నట్లు తెలిసింది.

రీమా మథనం



పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించిన రీమాసేన్ పరిశ్రమలో అనుకున్న స్థాయికి చేరుకోలేక పోయింది. కారణాలు ఏవైనా... అటు తమిళంలోనూ ఇటు తెలుగులోనూ నెంబర్‌వన్ కాలేకపోయింది. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన రీమాసేన్‌ను ఈ విషయమై ప్రస్తావించగా తెగ బాధపడిపోయింది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒకరకమైన ప్రతిభ వుంటుంది. వారికి తగినట్లు సక్సెస్ ఫార్ములాలు వుంటాయి. 'చాలామంది హీరోయిన్లు చేసినట్లు నేను ఒకేసారి నాలుగైదు సినిమాల్లో నటించలేదు. అలాచేస్తే కాల్‌షీట్లు సమస్యతోపాటు, నటనలోనూ తప్పులు దొర్లవచ్చు. నేను ఎన్నో హిట్స్ ఇచ్చాను. నాతో వచ్చిన చాలామంది ప్రస్తుతం చిత్రసీమలో లేరు. నాలుగు రాళ్లు వెనకేసుకొని వెళ్లిపోయారు. ఆరేళ్లుగా ఈ రంగంలో వున్న నేను ఇప్పటికీ అప్పుడెలా వున్నానో ఇప్పుడలానే వున్నానంది.

ఫలితంలేని హోమం!



ముంబాయి మాఫియా సామ్రాజ్యాలపై సినిమాలు తీయడంలో పేరుగాంచిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ శిష్యుడు, నటుడు జెడి చక్రవర్తి దర్శకత్వంలో తయారైన చిత్రమే హోమం. చక్రవర్తిపై వర్మ ప్రభావం చాలా వుంది. అందువల్లే హోమం చిత్రం యావత్తూ వర్మ గత చిత్రాల ఛాయల్లోనే నడుస్తుంది. స్క్రీన్‌ప్లేను చక్రవర్తి చక్కగా వ్రాయడం వల్ల సినిమాను విసుగు లేకుండా చూడొచ్చు. చక్రవర్తిని మంచి దర్శకుడు అని కూడా అనాలి. ఇంతవరకు తెలుగు చిత్రాల్లో క్రూరమైన విలన్‌గా కనిపించిన ప్రదీప్ రావత్ చేత పోలీస్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో దక్షని నటన ప్రదర్శింపజేశాడు.

అదేవిధంగా ఈ చిత్రంలో మెయిన్ విలన్‌గా మహేష్ మంజ్రేకర్ నటనను వేలెత్తి చూపలేం. అయితే చక్రవర్తి మదిలో కాస్త చిలిపి ఆలోచనలున్నాయి. వీటి ప్రభావమే ఆయన ఈ చిత్రంలో మూడుసార్లు డ్రాయర్‌పై కనపడడం, ఈ చండాలానికి హీరోయిన్ మధుమిత నువ్వు డ్రాయర్‌లోనే బాగున్నావురా అనడం. జగపతిబాబు, మమతా మోహన్‌దాస్‌లపై చిత్రీకరించిన పాట చరణాలైతే అర్థం కావు కానీ, ఈ పాటలో మమతా అందాల ప్రదర్శన హద్దులు దాటేసింది. ఈ పాటకు ముందు సాక్షి శివానంద్‌తో పాటు మరో ఐటమ్‌గాళ్‌తో తీసిన పాటలు దిగదుడుపే. చక్రవర్తి జోడి మధుమిత ఒకసారి ఆయనకు డైరెక్ట్ కిస్ ఇస్తుంది. సిటీ బస్సులో మమతా మోహన్‌దాస్, జగపతిబాబుల సరసం ఇవన్నీ సెన్సార్ బోర్డు అధికారులకు కనపడలేదేమో? మాఫియా గ్రూపులు ఎలా వ్యాపారాలు చేస్తాయి? ఎలా కలియబడతాయి. పోలీసు అధికారులు వీరికెలా సహకరిస్తారు? సందేశాలు పంపుకోవడంలో వాడుకొంటున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని చూపుతూ రూపుదిద్దిన సన్నివేశాలు బాగున్నాయి. వర్మ స్కూల్ సినిమాలకు మాటలు వ్రాసే కోన వెంకట్ డైలాగులు ఈ చిత్రంలో పెద్దగా పేలలేదు.

చిత్ర కథలోనికి వెళ్తే హైదరాబాద్‌లో పేరుమోసిన మాఫియా డాన్ డాడీ(మహేష్ మంజ్రేకర్). ఇతని పనిపట్టాలని పోలీసు అధికారి విశ్వనాథ్ (ప్రదీప్‌రావత్) శతవిధాల ప్రయత్నిస్తుంటాడు. రౌడీషీటర్ మాచిరాజు కొడుకు మల్లి (జగపతిబాబు). మాచి


అల్లూరు రహీం

రాజు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోతాడు. అప్పటినుంచి మల్లిని పోలీస్ ఆఫీసర్‌గా చూడాలని తల్లి (డబ్బింగ్ జానకి) ఆశ పడుతుంటుంది. పోలీస్ అధికారి నరేంద్రను మాఫియా ముఠా చంపేయడంతో ఆయన కుమారుడు చందు(జెడిచక్రవర్తి) అనాథ అవుతాడు. కాలక్రమేణా ఐపిఎస్ ట్రైనింగ్‌కు సెలెక్ట్ అయిన మల్లిని, ప్రొబెషనరీ పీరియడ్ అయ్యాక చేసే ఇంటర్వ్యూలో నీ తండ్రి ఎవరని పోలీస్ అధికారులు అడుగుతారు. రౌడీషీటర్ కావడం వల్ల ఆ వివరాలు చెప్పను మల్లి నిరాకరించేసరికి పోస్టింగ్ ఇవ్వమని పంపేస్తారు. చెత్తకాగితాలు ఏరుకొంటూ తనకు సహకరిస్తుండే చందును తనకు పనికి వస్తాడని ఐపిఎస్ అధికారిని చేస్తాడు. పోలీస్ అధికారి విశ్వనాథ్, మల్లిని సముదాయించి రహస్య పోలీస్‌గా పనిచేయమని అతడ్ని డాడీ గ్యాంగ్‌లో ఒక సభ్యుడ్ని చేస్తాడు. డాడీ చెప్పిన పనులన్నీ చేస్తుండడంతో మల్లిని గ్యాంగ్‌లీడర్ విపరీతంగా అభిమానిస్తాడు. ఒకసారి చేయి విరిగి హాస్పిటల్‌కు వెళ్లిన మల్లికి డాక్టర్ మహాలక్ష్మి (మమతామోహన్‌దాస్) పరిచయమవుతుంది. అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ అయిన చందు ట్రాఫిక్ క్లియర్ చేస్తూ కనపడే సత్య(మధుమిత)పై మనసు పారేసుకొంటాడు. డాడీ వ్యాపారాలను మల్లి సహకారంతో ఉక్కుపాదంతో అణచివేస్తాడు విశ్వనాథ్. దీంతో ఇరువురికి తమ మనుషులు ప్రత్యర్థులకు సహకరిస్తున్నారనే అనుమానం వస్తుంది. విశ్వనాథ్, మల్లిని కలవను వెళ్లినప్పుడు ఆయన్ను డాడీ గ్యాంగ్ హత మారుస్తుంది. ఈ సంఘటన జరిగాక డాడీ మరీ రెచ్చిపోయి మాట్లాడుతుండడంతో మల్లి సహకారంతో చందు ఎన్‌కౌంటర్‌లో అతడ్ని చంపిపారేస్తాడు. తన పోలీస్ ఐడెంటీ కోసం కమీషనరేట్‌కు వచ్చిన మల్లిపై చందు బలప్రయోగం చేస్తాడు. దీంతో ఒక పథకం ప్రకారం అతడ్ని బంధిస్తాడు మల్లి. చందు నోటితోనే తన చండాల జీవితాన్ని విన్న పోలీస్ అధికారి నాయర్ (బ్రహ్మజీ) అతడ్ని ఎన్‌కౌంటర్ చేసి పారేస్తాడు. ఓ మాఫియా నాయకుడు, వారికి సహకరించిన పోలీస్ అధికారిని అంత మొందించడంలో సహకరించిన మల్లికి పాత వుద్యోగం ఇస్తారు. అతనిని దావూద్ ఇబ్రహీంను పట్టుకోవడానికి ఆంధ్రా పోలీసులు పాకిస్తాన్‌కు పంపడంతో చిత్రం ముగుస్తుంది. ఈ చిత్రంలో సీరియస్ పాత్రలో జగపతిబాబు, పోలీసు అధికారిగా చక్రవర్తి తమ పాత్రలు చక్కగా పోషించారు. కానీ కుటుంబ సమేతంగా వెళ్లలేనంత చెత్త సరస సన్నివేశాలు ఈ సినిమాను పాడుచేసాయి.


PIT STOP
ULTIMATE IN CAR ACCESSORIES
Beside A.C. Subba Reddy Stadium,
Nellore - 524 004. Ph: 6450789, 2301919

నెల్లూరులో అంగరంగవైభవంగా వినాయకచవితి!

వినాయక చవితి వేడుకలు సింహపురి సీమలో అంగరంగ వైభవంగా జరిగాయి. విఘ్న రాజైన గణపతిని పూజించినట్లయితే సకల శుభాలు కల్గి సుఖసంతోషాలు లభిస్తాయని ప్రతీతి. ప్రతిఒక్కరూ బొజ్జ గణపయ్యకు తమ శక్తి కొలది పూజలు నిర్వహించారు. గజేశుని ఉత్సవాలు ఎప్పటిలాగే ఈ సంవత్సరం నగరంలో పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. పలువురు ఆయా ప్రాంతాల వారు, మిత్ర మండళ్లు పోటాపోటీగా వినాయక విగ్రహాలను నెలకొల్పి విద్యుత్ దీపాల అలంకరణలు చేశారు. పార్వతి నందనుడు, ఏకదంతుడైన విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలో సందడి వాతావరణం నెలకొనింది. భారీ విగ్రహాలతో పాటు వీధి వీధిన చిన్న చిన్న విగ్రహాలు సైతం ఏర్పాటు చేయడంతో కోలాహలంగా మారింది సింహపురి. ప్రధాన కూడళ్లలో మామూలు వినాయక విగ్రహాలకు భిన్నంగా విభిన్న ఆకృతుల్లో, రూపాల్లో కొలువుదీరిన గణనాధుడ్ని చూసేందుకు నగర ప్రజలు తరలి రావడంతో ప్రధాన రహదారులు భక్తులతో కిటకిటలాడాయి. పొగతోట సెంటర్‌లో భక్తజన సందోహం తాకిడికి సాయంత్రం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ సంవత్సరం నగరంలో భక్తులను విశేషంగా ఆకట్టుకొన్న వినాయక విగ్రహాల్లో వష్లులవీధిలోని ప్రకాష్‌నగర్‌లో ఏర్పాటుచేసిన సైకత (ఇసుకతో తయారుచేసిన) వినాయకుడిదే ప్రథమ స్థానమని చెప్పాలి. ప్రకాష్ నగర్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన సైకత గణపతిని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రఖ్యాత సైకత శిల్పి అరుణ్ ప్రసాద్ మిశ్రా రూపొందించారు.



నెల్లూరు ప్రకాష్‌నగర్‌లో పెట్టిన సైకత (ఇసుక) వినాయకుడు.

ఈ యేడు నగరంలో తక్కువగా వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించినా ఆయా ప్రాంతాల్లో కార్యక్రమ నిర్వాహకులు చేసిన అలంకరణలు అదరగొట్టేశాయి.

గతంలో టెంకాయలు, కూల్‌డ్రింక్ బాటిళ్లు, బిస్కట్లు, మంచుతో తయారు చేసిన వినాయక విగ్రహాలకు భిన్నంగా ఇసుకతో తయారుచేసిన వినాయకుడిని చూసేందుకు నగర ప్రజలతో పాటు చుట్టుప్రక్క ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. మూడు టన్నుల ఇసుకను ఉపయోగించి ఏడు అడుగుల పొడవు, ఆరు అడుగుల వ్యాసార్ధంతో సైకత వినాయకునికి రూపమిచ్చినట్లు శిల్పి అరుణ్‌ప్రసాద్ చెప్పాడు. నూతనంగా ఏర్పాటుచేసిన సిఎంఆర్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ నిర్వాహకులు 140 కేజీల భర్మూరంతో విభిన్నంగా గణపతిని తయారుచేయడం ప్రజలను ఆకట్టుకొంది. చిన్నబజారు రాణాప్రతాప్ సెంటర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఏర్పాటు చేసిన ఆదిశేషుని పడగనీడలో అభయమిచ్చే గణపతి విగ్రహం భక్తులను కనువిందు చేసింది. పొగతోటలో ఏర్పాటుచేసిన సిద్ధి, బుద్ధి సమేత వినాయక విగ్రహం, వెనుక శివలింగం ఆకృతిలో వుంది. మండలపాల వీధిలో శివలింగాన్ని తలపై పెట్టుకొన్న విఘ్నేశ్వరుడు విభిన్నంగా భక్తులకు దర్శనమిచ్చాడు. షిర్డీసాయితో వున్న ఏకదంతుని విగ్రహాన్ని శివప్రియ సెంటర్‌లో నెలకొల్పారు. జడ్పీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం సైతం నెత్తిన శివలింగాన్ని పెట్టుకొన్నది ప్రతిష్ఠించారు. కాపువీధిలో శివుని ఒడిలో కూర్చుని వున్న బొజ్జగణపయ్యను ఏర్పాటుచేయగా, పన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడు వెంకటేశ్వరుని రూపంలో వుండటం విశేషం. వేదాయపాళెం, నిప్పోసెంటర్, బాలాజీనగర్, శిఖరం వారి వీధి, బారకాస్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలు ఆకర్షణీయంగా వుండి భక్తులను ఆకట్టుకొన్నాయి.



నెల్లూరు పొగతోట సెంటర్‌లో విఘ్నేశ్వరుని పూజలో కె.వి.ఆర్ చంద్రశేఖరరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి తదితరులు.

ఉత్తర క్రియలు

నిష్కళంక రాజకీయవాది
ప్రజాసేవే పరమావధిగా రాజకీయాలు నెరపి
30 సం॥ వయస్సులోనే దక్షిణ భారతదేశంలో
మొట్టమొదటి బి.జె.పి అభ్యర్థిగా MLC కి ఎన్నికైన
మా ఇంటి దైవం



శ్రీ Y.C. రంగారెడ్డి గారు

తేది 27-08-2008 బుధవారం మమ్ములను వీడి దైవ సాన్నిధ్యం చేరారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము....

పెద్దకర్మ

తేది 10-09-2008 బుధవారం కింగ్స్‌కోర్ట్ అపార్ట్‌మెంట్, మాగుంట లే అవుట్ నెల్లూరు నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

స్వర్గీయ యర్రంరెడ్డి వెంచురంగారెడ్డి, Ex. M.L.C
(Y.C. రంగారెడ్డి)

జననం :1933 మరణం : 2008

భార్య: వై. వేదవతి

కుమారులు - కోడళ్లు
వై. నాగేంద్రప్రసాద్‌రెడ్డి - శైలజ
వై. నందకిశోర్‌రెడ్డి - -

అల్లుడు - కుమార్తె
వేణుగోపాల్‌రెడ్డి - గీత

నిలువు నామం

4వ పేజీ కొరవ

యాలతో పాటు, ప్రజాప్రతినిధుల పట్ల ప్రజలు ఏమనుకొంటున్నారు అనే వివరం కూడా సేకరిస్తున్నాడు కలెక్టర్ గారు. నెల్లూరు జిల్లాలో రేపటి ఎన్నికలకు టిక్కెట్లు పంపకం కలెక్టర్ ఇచ్చే నివేదిక మీద ఆధారపడి వుండబోతుంది. దాని అర్థం జిల్లా ఎమ్మెల్యేల జాతకాలు కలెక్టర్ చేతిలో చిక్కిపోతున్నాయన్న మాట.


ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం నెల్లూరు జిల్లాలో కనీసం నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు నిలువు నామాలు పెట్టబోతున్నారు. వారెవరు అన్నది ప్రశ్న వాటిలో మొట్టమొదటి వాడు ఆనం వివేకానందరెడ్డిదని సిఎం పేషీలో వినబడుతున్న వార్త. నెల్లూరు మేయర్ విషయంలో వివేకా అనుసరించిన పోకడ ఆయన పట్ల మహిళలలో తీవ్ర వ్యతిరేకతను ప్రేరేపించిందని; మహిళా కార్పొరేటర్ భానుశ్రీకి ఆయన నిచ్చిన అవాంఛనీయమైన ప్రాధాన్యత వివాదాస్పదమైనది; కార్యకర్తల, పట్ల అహంభావ పూరితంగా వ్యవహరించడం, అవినీతి సంపాదన కోసం వ్యాపారులను, రియల్ ఎస్టేట్ సంస్థలను, అపార్ట్‌మెంట్లు కట్టుకొనే వారిని వేధించడం వంటి అంశాలన్నీ వివేకా పట్ల ప్రజలలో అసహ్యం పుట్టించాయని, ఆయనకు మళ్లీ టిక్కెట్ అంటూ ఇవ్వడం జరిగితే, ఆ సీటుతో పాటుగా దానికి అటు ఇటు మరొక రెండు సీట్లు కూడా గోవిందా కొడతాయని ముఖ్యమంత్రికి నివేదికలు అందాయట. జిల్లాకు చెందిన కొందరు సహచర ఎమ్మెల్యేలు కూడా ఇదే ధోరణిలో ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆనం వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ మట్టి కరుస్తుందని నిష్కర్షగా చెప్పి వచ్చారు.

విచిత్రంగా వివేకానందరెడ్డి కూడా తనకు నెల్లూరు అర్బన్ స్థానంలో పోటీ చేసే ఉద్దేశం లేదని, రూరల్ సీటు కేటాయించాలని ముఖ్యమంత్రి వర్గీయులకు విన్నవించాడు. దానితో ఆయన పట్ల తమకు వస్తున్న నివేదికలు నిజమనే అభిప్రాయానికి వచ్చేశాడు ముఖ్యమంత్రి. తానే పోటీకి సుముఖం కాదని చెప్పడం ద్వారా తన టిక్కెట్టుకు తానే ఎసరు పెట్టుకొన్నాడు పాపం, వివేకానందరెడ్డి. అయితే అన్నకు టిక్కెట్ ఇవ్వకుంటే తమ్ముడు రామనారాయణరెడ్డి వూరకుంటాడా, పేచీ పెట్టడా అన్న అభిప్రాయం ఒకటి వుంది. దానిపై ఇప్పుడే చర్చ అనవసరం.

నియోజకవర్గాల పునర్విభజనలో అల్లూరు స్థానం కోల్పోయిన కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి కూడా స్వాంతన వచనాలు తప్ప, స్థానం దొరికే అవకాశం లేదని చెప్తున్నారు. అల్లూరులో అధిక భాగం కావలిలో కలిసింది కాబట్టి, ఆ సీటు తనకివ్వాలని విష్ణు కోరిక. అందుకు మాగుంట కుటుంబీకులు ఒప్పుకోవడం లేదు. కావలిలో మళ్లీ మాగుంట పార్వతమ్మనే నిలబెట్టాలని వారు పట్టుబడుతున్నారు. ఈ సీటు మీద కందుకూరు ఎమ్మెల్యే మహిధర్‌రెడ్డికి కూడా మమకారం వుంది. మాగుంట వారితో పేచీ పెట్టుకోవడం కంటే, విష్ణుకు నచ్చచెప్పడమే మేలన్నది ముఖ్యమంత్రి అభిప్రాయమట.

గూడూరు ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావుకు ఈసారి విశ్రాంతి ఇవ్వాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని చెప్తున్నారు. ప్రకాశరావు మీద ఎటువంటి అభియోగాలూ లేవు. నీతి, నిజాయితీలకు నిదర్శనం కావాలంటే, ప్రకాశరావును చూపిస్తే సరిపోతుంది. అయితే ఆయన ఆరోగ్యం అంతంత మాత్రంగా వుంది. తిరిగే ఓపిక లేదు. పైపెచ్చు ఆయనకు మళ్లీ పోటీ చేయాలన్న ఉత్సాహం కూడా లేదు. టిక్కెట్ లేదు అంటే నా నెత్తిన పాలు పోశారని సంతోషపడబోతాడు ప్రకాశరావు.

నిలువు నామం పెట్టించుకోబోయే నాలుగవ ఎమ్మెల్యే ఎవరు? ఉదయగిరిలో పోటీ తనకిష్టం లేదని ఒకటికి రెండుసార్లు ముఖ్యమంత్రికి స్వయంగా చెప్పి వచ్చాడు మేకపాటి శేఖరరెడ్డి. దానికి బదులు ఆత్మకూరు ఇవ్వమని కోరాడు. ఆ వినతి చేసేటపుడు, ఆయనకు ఆనం వారికి చాలా దగ్గరి బంధుత్వం వుండింది. ఇప్పుడు సంబంధాలు పూర్తిగా చెడిపోయి వున్నాయి. ఆనం సోదరుల సహకారం లేకుండా ఆత్మకూరు వెళ్లడం అంటే కొరివితో తల గోక్కోవడం అవుతుంది కాబట్టి, నేను ఉదయగిరిలోనే పోటీ చేస్తానని చెప్తున్నాడట. ఈ తడబాటు ఆయన రాజకీయ భవితవ్యానికి ఉరితాడుగా మారుతుందా అన్నది ఒక అనుమానం. అయితే, ఉదయగిరిలో మేకపాటి కుటుంబీకులకు తప్ప మరొకరికి కాంగ్రెస్ మీద పట్టులేదు. వారు పక్కకు తప్పుకొంటే అక్కడ కాంగ్రెస్ పని గోవిందా! అందువల్ల మేకపాటి శేఖర్ రెడ్డిని తప్పించడం అంత సులభం కాదు. కాబట్టి నాలుగవ నిలువు నామం ఎవరికో ఇప్పుడప్పుడే తేల్చి చెప్పలేము.



కీ॥శే॥ తుంగా గిరిధర్‌రెడ్డి
నెల్లూరు.

మీ చెలిమిలో రోజులు క్షణాల్లో గడిపాం.
మీ స్నేహం జీవితాంతం పదిలంగా వుంటుందని ఆశపడ్డాం.
అకాల మృత్యువు మిమ్మల్ని కాటేసింది.
మీరు మా నుంచి దూరమయి నేటికి ఏడాది గడిచినా
మీ రూపం, చిరునవ్వు, మీ మాటలు
మామదిలో మెదలుతున్నాయి.
మా హృదయాంతరాల్లో మీరు చిరంజీవులు.

ప్రధమ వర్ధంతి సందర్భంగా
మీ ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ...

సి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి
కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
లేబూరు శ్రీధర్‌రెడ్డి
కలికి శ్రీధర్‌రెడ్డి
యం.గంగాధర్
కుంటా శేషారెడ్డి (అబ్బయ్య)

డిఎస్ భయం

మొదటి పేజీ కొరవ

దుకు ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నాడు డిఎస్. ఆంధ్ర, రాయలసీమల సంగతి సిఎంకు వదిలి పెట్టినా, తెలంగాణా పరిస్థితైనా మనం చూపకుంటే కొంప మునిగిపోతుందని తెలంగాణా సీనియర్లతో వాదిస్తున్నారాయన. మీరైనా మాట్లాడండి అని ఎమ్మెస్సార్, జి.వెంకటస్వామిల మీద ఒత్తిడి తెస్తున్నాడు. అయితే తెలంగాణా సీనియర్ల పరిస్థితి దొంగకు తేలుకుట్టిన చందంగా వుంది. ఆరు నెలల క్రితం జరిగిన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్‌తో పోటీ పడడం అసాధ్యమని, మనకు ఒక్క స్థానం కూడా రాదని పదే పదే చెప్పారు సోనియాగాంధీకి. కానీ ఫలితాలు అందుకు భిన్నంగా వచ్చాయి. డబ్బు వెదజల్లి, టిఆర్ఎస్ కార్యకర్తలను మచ్చిక చేసుకుని, అధికార యంత్రాంగాన్ని సంపూర్ణంగా వినియోగించి టిఆర్ఎస్‌ను చావు దెబ్బ తీశాడు ముఖ్యమంత్రి. తమ మాటకు విలువ లేకుండా చేశాడు. ఇప్పుడు మరొకసారి సోనియాగాంధీ వద్దకు వెళ్లి, పొత్తులు లేకుండా పోటీ చేయడం కష్టమని చెప్తే, ఆమె తమ మాటను గౌరవిస్తారా అన్నది సందేహం. సవ్వి పోతారేమో అని భయం.

అయితే డిఎస్‌లో, తెలంగాణా కాంగ్రెస్ వాదులందరిలో టిఆర్ఎస్‌తో కల్సి పోటీ చేయాలన్న కోరిక మాత్రం పుష్కలంగా వుంది. ఉపఎన్నికలలో ఎదురుదెబ్బలు తిన్నప్పటికీ, టిఆర్ఎస్ బలం తగ్గలేదని; చాలా నియోజకవర్గాలలో వారిదే ఆధిక్యమని కాంగ్రెస్ వాదులే చెప్తున్నారు. కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మెదక్ జిల్లాలలో ఇప్పటికీ ప్రత్యేక తెలంగాణా కోరిక ప్రజలలో ప్రగాఢంగా వుందన్నది నిజం. టిఆర్ఎస్ వెళ్లి టిడిపితో చేతులు కలిపితే పుట్టి మునిగి పోతుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వాదనతో ముఖ్యమంత్రి ఏకీభవించడం లేదు. ఎన్నికలలో పార్టీని ఎట్లా గెలిపించాలో నాకు తెలుసు, మీ ఆలోచనలు, భయాలు పక్కన పెట్టండని నిక్కచ్చిగా చెప్పేస్తున్నాడు. అయితే డిఎస్‌కు మాత్రం ఆయన ఇస్తున్న అభయం పట్ల నమ్మకం కల్గడం లేదు. ఎవరితోనూ పొత్తులు లేకుండా పోటీకి దిగితే తమ పార్టీ తుస్... మని పోతుందన్నది ఆయన భయం.

షాపింగ్ కాంప్లెక్స్

6వ పేజీ కొరవ

రేషన్ నిధులతో 1985లో వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. అది కూడా వుపయోగించుకోకపోవడంతో శిధిలావస్థకు చేరుకొంది.

అవినీతి భాగోతం

6వ పేజీ కొరవ

మిక విద్యా విధానాన్ని పరిశీలించేందుకు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన ట్రైనీ డివ్యూటి కలెక్టర్లు, ప్రజాప్రతినిధుల బృందం జిల్లాకు వచ్చింది. 20 మంది సభ్యులు గల ఈ బృందం జిల్లాలోని నెల్లూరు, గూడూరు, ముత్తుకూరు, తోట పల్లిగూడూరు తదితర ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రాథమిక, ట్రిబ్బి స్కూళ్లల్లో విద్యాబోధన, విద్యార్థుల ఆసక్తిని తెలుసుకొన్నారు.

పోలీసుల ప్రతిష్ట

5వ పేజీ కొరవ

యస్ పోలీస్ మెడల్ లభించడమే కాక

ప్రమోషన్ ఇస్తే బాగుంటుంది

30 ఏళ్లుగా పోలీసుశాఖలో కష్టపడి పనిచేశా.... అవార్డులు, రివార్డులిచ్చారు. అత్యున్నతమైన ఇండియన్ పోలీస్ మెడల్ కూడా వచ్చింది. ఈ మెడల్‌ను పొందిన కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లైనా ఎస్ఐ ప్రమోషన్ ఇస్తే బాగుంటుందని తన మనసులో మాట చెప్పాడు షరీఫ్.

తుంగలో తొక్కారు

11వ పేజీ కొరవ

బయటకు వెళ్లినా కూడా జైలు దుస్తులే ధరించాల్సి వుంటుంది. ఈ విషయాన్ని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు ఖైదీలు. జైలు అధికారులు కోరినంత మామూళ్లను ఖైదీలు ముట్టజెప్పడం వల్ల అధికారులు వీరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు.

ఎవరి కోసం?

7వ పేజీ కొరవ

సిబ్బందికి ఎటువంటి పని లేకుండా పోవడం వల్ల స్వంత పనులు చక్కబెట్టుకోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. కార్యాలయానికి పచ్చి హాజరు పట్టీలో సంతకం చేసి వెళ్తుంటారు.

చవితి చందాలు

7వ పేజీ కొరవ

మరో ముగ్గురు ఖైదీలు కూడా ఇటీవల హైదరాబాద్‌కు సివిల్ డ్రస్సుల్లో సుమోలో వెళ్లి జల్సా చేసివచ్చినట్లు తెలిసింది.

ముదనష్టపు మురికి

9వ పేజీ కొరవ

ముంది. భూగర్భ డ్రైనేజి నిధులు సాధించినట్లు నేతలు కోతలు కోయడం తప్ప దాని సాధనకు చిత్తశుద్ధిగా కృషి చేయడం లేదు.

అప్రైజర్

6వ పేజీ కొరవ

బంగారు ఆభరణాలతో కలిపి తాకట్టు పెట్టి రుణం తీసుకొన్నాడు. గణేష్ పరారీలో వున్నాడు.

సమస్యల తిప్ప

6వ పేజీ కొరవ

ఆదాల ప్రభాకర్‌రెడ్డి విచ్చేసి స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. నిడిగుంట పాళెంకు చెందిన విజయమోహన్‌రెడ్డి అన్నదానం చేశారు.

సవతి తల్లి ప్రేమ

6వ పేజీ కొరవ

పాటిస్తున్నారని ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్ష స్థలాల కేటాయింపు, ఖాళీల భర్తీ చేయడంలోనూ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు.

నామ్‌కే వాస్తేగా బియ్యం, పప్పుల పంపిణీ!

నిత్యావసరాల వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల సామాన్య, మధ్యతరగతికి చెందిన ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. దీనిని కొంత మేరనైనా నివారించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరలకు నూనె, పప్పులు విక్రయించాలని నిర్ణయించింది. కొన్ని రేషన్‌షాపుల్లో సక్రమంగా పంపిణీ జరుగుతుండగా మరికొన్ని రేషన్‌షాపులకు సరిగా పంపిణీ కావడం లేదు. తాజాగా సూపర్ ఫైన్ బియ్యంను తక్కువ ధరకు విక్రయించాలని ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. సూపర్ ఫైన్ బియ్యం 18రూపాయలు గ్రేడ్ -1 రకం, బియ్యం 16 రూపాయలకు, సాధారణ రకం బియ్యం 14 రూపాయల వంతున విక్రయించే విధంగా అధికారులు నిర్ణయం తీసుకోవడం జరిగింది. నగరంలో 18 కేంద్రాలను ఏర్పాటు చేసి బియ్యాన్ని ప్రజలకు విక్రయించాలని భావించినా ఇది కేవలం రైతు బజార్లకే పరిమితం చేయడం జరిగింది. పౌరసరఫరాలశాఖ అధికారులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకొని నాసిరకం బియ్యం విక్రయిస్తున్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఐదుకిలోల వంతున బియ్యం విక్రయిస్తున్నారు.


నెల్లూరు రైతుబజారులో బియ్యం పంపిణీ కౌంటర్.

పత్తేఖాన్‌పేట, నవాబ్‌పేట రైతు బజార్లలో కేవలం 18 రూపాయల బియ్యం మాత్రమే డీలర్లు విక్రయిస్తున్నారు. గ్రేడ్ -1 రకం, సాధారణ రకం బియ్యం విక్రయాలు జరగడం లేదు. రేషన్ షాపుల్లో విక్రయించే బియ్యాన్ని రైతుబజార్‌లో 12 రూపాయలు వంతున విక్రయిస్తున్నారు. 16, 14 రూపాయల బియ్యం కావాలని అడిగితే అవి బాగుండవని ప్రస్తుతం వాటిని విక్రయించడం లేదంటూ విక్రయదారులు సమాధానం చెబుతున్నారు. 18 రూపాయలకు విక్రయించే సూపర్ ఫైన్ రకం బియ్యం కూడా కొంత మేర కల్తీ జరుగుతుంది. ప్రస్తుతం మార్కెట్లో సూపర్‌ఫైన్ రకం బియ్యం 22 నుంచి 25 రూపాయలకు ధర పలుకుతుంది.

బయట మార్కెట్ ధరలతో పోల్చుకొంటే రైతు బజార్లలో ప్రభుత్వం విక్రయిస్తున్న బియ్యం ప్రజలకు కొంత మేర ఊరటనిస్తున్నాయి. దీంతో అధిక సంఖ్యలో ప్రజలు బియ్యం కొనుగోలు కోసం బారులు తీరుతున్నారు. డీలర్ల వద్ద షాపులో ఒక్కసారే బియ్యమించడంతో క్యూలో నిరీక్షించాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో బియ్యం కొనుగోలు కోసం వచ్చిన వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.

తూకం సరిలేదు!

రైతుబజార్ల ద్వారా విక్రయిస్తున్న సబ్సిడీ బియ్యం తూకాలలో కొద్దిగా తేడా కనిపిస్తుంది. సబ్సిడీ బియ్యం కోసం అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో బియ్యం తూకం వేసే సమయంలో చాల వ్యత్యాసం వుంటుంది. అంతే కాకుండా సుపర్‌ఫైన్ బియ్యం రకంలో కొంతమేర కల్తీ జరిగినట్లు కనిపిస్తుంది. ఇటువంటి కల్తీని అధికారులు అరికట్టాలి.



లక్ష్మి, అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.

కల్తీ జరుగుతున్నది!



రైతుబజార్లలో విక్రయిస్తున్న సూపర్ ఫైన్ బియ్యంలో కల్తీ ఎక్కువగా వుంటుంది. మామూలు రకం బియ్యం విక్రయిస్తామని అధికారులు ప్రకటించి వాటిని రైతు బజార్లలో మాత్రం విక్రయించడం లేదు. సామాన్య ప్రజలు 16,14 రూపాయల బియ్యాన్ని ఎక్కువగా కొరుకొంటారు. వాటిని ఎందుకు విక్రయించడం లేదో అధికారులకే తెలియాలి. అదీ కాకుండా రేషన్ కార్డుకు 5 కిలోల వంతున ఇస్తున్నారు. దీనిని 10 నుంచి 15 కిలోల వరకు పెంచితే బాగుంటుంది.

రమణమ్మ, హౌసింగ్‌బోర్డు, నెల్లూరు.

అన్ని రకాలు అమ్మాలి

రైతుబజార్లలో అన్ని రకాల బియ్యాన్ని సబ్సిడీపై విక్రయించేందుకు అధికారులు కృషి చేయాలి. ప్రస్తుతం సూపర్‌ఫైన్ రకం బియ్యం మాత్రమే విక్రయాలు జరుగుతున్నాయి. 16, 14 రూపాయల బియ్యం అసలు కనిపించడం లేదు. ఒకే షాపులో బియ్యం విక్రయాలు జరగడం వల్ల క్యూలో ఎక్కువసేపు నిలబడాల్సి రావడం ఇబ్బంది కరంగా వుంటుంది.



సుబ్రహ్మణ్యం, నెల్లూరు.

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే బిసిలు గుర్తొచ్చినట్లున్నారు!

రాష్ట్ర అసెంబ్లీలో వెనుకబడిన కులాల వారికి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా తీర్మానం చేయడం జరిగింది. బిసిలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తే రాష్ట్రంలో ఎక్కువ మంది బిసిలు ప్రజా ప్రతినిధులుగా ఎంపికయ్యే అవకాశం వుంటుంది. ఇప్పటి వరకు స్థానిక సంస్థలకే పరిమితమైన ఈ 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పార్లమెంటు ఆమోదం పొందితే అన్ని విభాగాల్లో బిసిలు ప్రాతినిధ్యం వహించే వీలు కలుగుతుంది. రాష్ట్ర శాసన సభలో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుకు తీర్మానం చేయడం శుభ పరిణామం. వివిధ రాజకీయ పార్టీలు, బిసి సంఘాల నాయకులు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తూనే మరో ప్రక్క అమలుచేసే విషయంలో సందేహాలు వ్యక్తపరుస్తున్నారు. 33 శాతం రిజర్వేషన్లు పార్లమెంటు ఆమోదం పొందితే మన జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు బిసిలకు దక్కే అవకాశం వుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల తర్వాత బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావించడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు దీనిని ఎన్నికల స్టంటుగా అభివర్ణిస్తున్నారు. రాష్ట్రంలో బిసి సంఘాల ఆందోళన, చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపనల నేపథ్యంలో వెనుకబడిన కులాలను ఆకట్టుకొనేందుకు ఇప్పుడు 33 శాతం రిజర్వేషన్లు అమలు తెరపైకి తెచ్చారని మరికొందరు బిసి సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో నూతన రాజకీయ సమీకరణలు చోటుచేసుకొంటున్న తరుణంలో రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకొని బిసిల ఓట్లను పొందేందుకు రిజర్వేషన్లు అమలుకు శ్రీకారం చుడుతున్నారనే అభిప్రాయం బిసి వర్గాల్లో వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో బిసి సంఘాల నాయకులు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



శుభపరిణామం!

చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించేందుకు వెనుకబడిన కులాల వారికి 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సంకల్పించడం శుభపరిణామం. ఇప్పటివరకు స్థానిక సంస్థలవరకే పరిమితమైన బిసిలు ఇక నుంచి చట్టసభల్లో కూడా ప్రవేశించే అవకాశం కలుగుతుంది. పార్లమెంటు ఆమోదం పొందకపోతే కాంగ్రెస్‌పార్టీ పరంగా బిసిలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి.



రఘురామీముదిరాజ్, కాంగ్రెస్ బిసి సెల్ నాయకుడు.

పెత్తనం ఓసిలదే!



చట్టసభలలో ప్రవేశానికి బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తే మహాభాగ్యం. వీటిని అమలు చేస్తే కొంతమంది జీర్ణించుకోలేని పరిస్థితి వుంటుంది. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత అమలు చేసే విషయంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు. బిసిలు చట్ట సభలకు ఎన్నికైనా ఇప్పటి వరకు పెత్తనం చెలాయించిన అగ్రవర్ణాల వారు అప్పుడు కూడా తమ ఆధిపత్యం చెలాయించే అవకాశం వుంటుంది.

సూనె మల్లికార్జునయాదవ్, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు.

ఇప్పుడు గుర్తొచ్చారా?



గత 62 సంవత్సరాల నుంచి గుర్తుకు రాని వెనుకబడిన కులాలవారు ఇప్పుడు గుర్తుకు రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుంచి 93 బిసి కులాలు, మనపార్టీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయంకోసం అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగింది. బిసిలు ఎక్కడ తమ గుప్పెట నుంచి చేజారిపోతారోనన్న భయంతో ముఖ్యమంత్రి 33 శాతం రిజర్వేషన్లు అమలుకు గాలం వేశారు.

బాలకోటేశ్వరరావు, మనపార్టీ

చిత్తశుద్ధితో అమలు చేయాలి!

చట్టసభల్లో ప్రవేశం కోసం బిసిలకు కేటాయించే 33 శాతం రిజర్వేషన్లు చిత్తశుద్ధితో అమలు చేస్తే పూర్తి న్యాయం జరుగుతుంది. స్థానిక సంస్థలకే పరిమితమై వున్న వెనుకబడిన తరగతుల వారు ఇక నుంచి చట్టసభలకు వెళ్లే అవకాశం కలుగుతుంది. సామాజిక న్యాయం జరిగేందుకు కృషి జరగాలి. దీనిని అందరూ స్వాగతించాలి. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ల కారణంగా మంచి జరుగుతుంది.



డి.సుబ్రహ్మణ్యం యాదవ్, యాదవ మహాసభ.

Registered : RN 1156 / 57

No. PLG / NL / 9 - 8 / 06

శ్రద్ధాంజలి



శ్రీమతి పెరుమారెడ్డి వజ్రావతమ్మ


మా ఇంటి మహాలక్ష్మి..
మా హృదయాంతరాలలో నిరంతరం వెలిగే ధృవతార
మమ్మల్ని తన గుండెలలో దాచుకొన్న ప్రేమమూర్తి..
మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన
శ్రీమతి పెరుమారెడ్డి వజ్రావతమ్మ
తేది 26-08-2008 స్వర్గస్తులైనారు.

ఉత్తరక్రియలు

నిలువు : తేది 10-09-2008 బుధవారం, **పెద్దకర్మ** : తేది 11-09-2008 గురువారం, నెల్లూరు రూరల్ మండలం ధనలక్ష్మీపురంలోని మా స్వగృహంలో జరుగును. బంధుమిత్రులకు తెలియజేయదమైనది.

భర్త : పెరుమారెడ్డి భోగేంద్రరెడ్డి
మనుమడు - మనుమరాలు : పెరుమారెడ్డి గగన్‌రెడ్డి - అనురాధ

JAGAN'S
College of Engineering & Technology
Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad
Near NH-5, Choutapalem, Nellore



- Wi-Fi Campus
- Learn with latest Technology (Student with Laptop)
- Well Equipped Library & Labortories
- IIM / GRE Preparation Club
- English Language Development Club
- Personality Development Club
- Bus Facility available
- Separate Hostel Facility for Boys & Girls (off the Campus)

>> For Management Seats, Contact:

Courses: ENGINEERING (ECE CSE IT EEE) MCA & MBA

JAGAN'S City Office :
Opp.lane Saibaba Temple, Near Childrens' Park, Nellore.
Land@ 0861-2302230, 6518625 Mobile@ 93971 23487.

COUNSELLING CODE
JGNN

S.V. JAGAN MOHAN REDDY
CHAIRMAN

ప్రథమ వర్ధంతి



ఉన్నతమైన వ్యక్తిత్వం, సమున్నత నిరాడంబరత్వం
మూర్తీభవించిన మానవత్వం, పరిమళించిన ప్రేమామృతం
మా జీవితాలలో వెలుగులు నింపిన తేజోమూర్తి
మా మనోమందిరాలలో దివ్యదీప్తి
స్వర్గీయ **బుర్లా నాగార్జునరెడ్డి** గారు
పరమపదించి తేది 07-09-08 నాటికి ఏడాది గడుస్తుంది.
మరువలేని నీ మధురస్మృతులను స్మరించుకొంటూ....
ప్రథమ వర్ధంతి సందర్భముగా అశ్రునయనాలతో
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

స్వర్గీయ బుర్లా నాగార్జునరెడ్డి గారు

తల్లి : బుర్లా బుజ్జమ్మ
అన్న : బుర్లా గోపాల్‌రెడ్డి
అన్న : బుర్లా శివకుమార్‌రెడ్డి
తమ్ముడు : బుర్లా గిరిధర్‌రెడ్డి

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.